అందుబాటులోకి ఫాగింగ్ యంత్రం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని పట్టణ ప్రజలను దోమల బెడద నుంచి రక్షించేందుకు వీలుగా స్థానిక పురపాలిక యంత్రాంగం రూ.65వేలతో యంత్రాన్ని కొనుగోలు చేసిం ది. శుక్రవారం మున్సిపల్ ఛైర్మన్ మూలె హర్షవర్ధన్‌రెడ్డి యంత్రాన్ని పరిశీలించి సిబ్బందికి అప్పగించారు. ఇప్పటి వరకు ఉన్న యంత్రాలు మరమ్మత్తులకు గురికావడంతో అనివార్యంగా కొత్త యంత్రాన్ని కొనుగోలు చేయాల్సి వచ్చింది. దోమల రహిత పట్టణంగా తీర్చిదిద్దేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఛైర్మన్ చెప్పుకొచ్చారు. కార్యక్రమంలో కమీషనర్ జగన్నాథ్, మేనేజర్ పుల్లయ్య, ఆర్‌ఓ గంగి రెడ్డి, శానిటరీఇన్‌స్పెక్టర్ మధుకుమార్, మెప్మాసీఓ వసంత్‌రెడ్డి పాల్గొన్నారు.

పెంచిన విద్యుత్ చార్జీలు వెంటనే తగ్గించాలి :సీపీఐ

విశాలాంధ్ర-జమ్మలమడుగు : జగన్ మోడీ ప్రభుత్వాలు చేపట్టిన విద్యుత్ సంస్కరణ వల్ల పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని జమ్మలమడుగు సిపిఐ కార్యదర్శి ప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మార్వో కార్యాలయం నందు ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది. అనంతరం ఎమ్మార్వో గుర్రప్పకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యుత్ సంస్కరణ పేరుతో విద్యుత్ చార్జీలు పెంచి పేద ప్రజలను నడ్డి విరిచే ప్రయత్నం చేస్తున్నారని అదేవిధంగా ట్రూ ఆఫ్ చార్జీల పేరుతో సర్ చార్జీల పేరుతో విపరీతంగా విద్యుత్ ఛార్జీలు పెంచి మూలిగే నక్కపై తాటికాయ పడ్డట్టుగా ఇవాళ అసలే కూరగాయల ధరలు గ్యాస్ చార్జీలు పెరగడం వల్ల ప్రజల ఇబ్బంది పడతా ఉంటే ఒక వైపు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలకు పెనుబారంగా మోపి పరిస్థితి ఇవాళ కనపడతా ఉందని వారన్నారు. పెంచిన విద్యుత్ ఛార్జీలు వెంటనే తగ్గించకపోతే జిల్లా వ్యాప్తంగా ఆందోళన ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు చంద్రకుమార్ మోషే ఖాదర్ బాషా హుస్సేన్ గురువిరెడ్డి హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అమరేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలోని వైఎస్సార్సీపీ వైఎస్ ఆర్ జిల్లా అధ్యక్షులు క్యాంపు కార్యాలయం నందు కడప నగర మేయర్ వైఎస్సార్సీపీ వైఎస్ఆర్ జిల్లా అధ్యక్షులు సురేష్‌బాబు కుమారుడు కొత్తమద్ది అమరేష్ బాబు జన్మదినోత్సవం సందర్భంగా శుక్రవారం నగర పరిధిలోని కార్పొరేటర్లు వైయస్సార్సీపి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. 13వ డివిజన్ కార్పొరేటర్ రామ లక్ష్మణ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కేక్ కటింగ్ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు సోషల్ వెల్ఫేర్ బోర్డు ఛైర్మన్ పులి సునీల్ కుమార్, డిప్యూటీ మేయర్ బండి నిత్యానంద రెడ్డి, షఫీ, బండి ప్రసాద్, సిహెచ్ వినోద్, కె.బాబు, సుబ్బారెడ్డి, భాస్కర్ వర్మ, రాణా ప్రతాప్, శివ కోటిరెడ్డి, కాంట్రాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి, వీరారెడ్డి, గుండ్లపల్లి గరుడాద్రి, చిగురుపాటి త్యాగరాజు, ఈటె రామచంద్రయ్య, స్వర్ణ లక్ష్మీనారాయణ, ఐస్ క్రీమ్ రవి, సామ్సన్, చెన్నయ్య, బాలకృష్ణారెడ్డి, లక్ష్మయ్య, నగర అధ్యక్షులు సుబ్బారెడ్డి, గౌస్ బాషా చాక్లెట్, అలీ అక్బర్, షంషీర్, బసవ రాజ్, మక్బుల్ భాష, మహిళా నాయకురాలు తెలుగు పులి సుబ్బమ్మ ఎం కె రత్నకుమారి పత్తి రాజేశ్వరి తులసమ్మ, పెద్ద ఎత్తున వైసిపి నాయకులు, కార్యకర్తలు మధ్య జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.

నిరాశ్రయులకు అల్పాహారం పంపిణీ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ :కడప నగర మేయర్ సురేష్ బాబు తనయుడు యువ నాయకులు అమరేష్ జన్మదిన సందర్భంగా జై భీమ్ మాల మహాసేన అధ్యక్షులు మరియు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పల్లెకొండు సంపత్ కుమార్ వారికి పుష్ప గుచ్ఛం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి రోడ్లపై నిరాశ్రయులకు అల్పాహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరేష్ నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని రాజకీయ రంగంలో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు చైతల్య, వినోద్ కుమార్ శ్యాంసన్, సునీల్, పాల్గొన్నారు.

విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై భారాలు మోపితే పతనం తప్పదు

విశాలాంధ్ర - కమలాపురం : రాష్ట్రంలో ట్రూ అప్ చార్జీల పేరుతో సర్దుబాటు చార్జీల పేరుతో విద్యుత్ చార్జీలను పెంచి ప్రజలపై భారాలు మోపడం సరైంది కాదని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు పతనం తప్పదని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గుంటి వేణుగోపాల్, తెలుగుదేశం పార్టీ మైనార్టీ నాయకులు ఖాదర్బాషాలు అన్నారు. శుక్రవారం స్థానిక మూడు రోడ్ల కూడలిలో వద్దనున్న సబ్ స్టేషన్‌లో వారు ధర్నా నిర్వహించారు. సిపిఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా విద్యుత్ చార్జీల పెంపును నిరసిస్తూ ప్రజలపై భారాలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గుంటి వేణుగోపాల్, తెలుగుదేశం పార్టీ జిల్లా మైనార్టీ నాయకులు ఖాదర్ బాషా, సిపిఐ కమలాపురం ఏరియా కార్యదర్శి చంద్రశేఖర్లు మాట్లాడుతూ విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై భారాలు మోపితే పతనం తప్పదు తండ్రి ఆశయాలకు పొడుస్తూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలు గమనిస్తున్నారని నాడు రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం లో రైతులకు ఉచిత విద్యుత్తు 24 గంటలు అందిస్తే నేడు తండ్రి ఆశయాలను తుంగలో తొక్కుతూ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ఉచిత విద్యుత్తును ఎత్తివేయడమే కాకుండా రైతుల మోటార్లకు స్మార్ట్ మీటర్లు బిగించి ఓవైపు రైతులను ఇబ్బంది పెడుతూ మరోవైపు కరెంటు వినియోగదారులైన ప్రజలకు పైన ట్రూ ఆఫ్ చార్జీల పేరుతో సర్దుబాటు చార్జీల పేరుతో మూడింతల రేట్లు పెంచి విద్యుత్ చార్జీలు పెంచడం రైతులపై భారాలు మోపడం సరైనది కాదని ఇది నరేంద్ర మోడీ జగన్ ప్రభుత్వాలకు సమాధిరాలు దగ్గర పడ్డాయని వారన్నారు. తక్షణం పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించి ప్రజలపై భారాలు తగ్గించాలని లేనిపక్షంలో దశల వారి ఉద్యమానికి శ్రీకారం చుడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు రాఘవరెడ్డి, మాజీ మండల ఉపాధ్యక్షులు వాసుదేవ రెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి పల్లా వరప్రసాద్, ఏరియా సహాయ కార్యదర్శి నాగేశ్వరరావు, ఏరియా కార్యవర్గ సభ్యులు రామ్మోహన్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ వైపు వైసీపీ నేత చూపు.. సైకిలెక్కనున్న దర్బార్

విశాలాంధ్ర-వేంపల్లె: వేంపల్లెలో వైసీపీ నేత టీడీపీ వైపు చూస్తున్నారు. ఫ్యాన్‌ను వీడి సైకిలెక్కేందుకు నిమ్మకాయల దర్బార్ సిద్దంగా ఉన్నట్లు ఊహాగానాలు వినవస్తున్నాయి. వేంపల్లెకు చెందిన ముస్లింనేత, వక్ఫ్‌బోర్డు మాజీ సభ్యులు నిమ్మకాల దర్బార్ మహ్మద్ వైఎస్ కుటుంబ సభ్యులకు వీరవిధేయుడుగా ఉంటూ వస్తున్నారు. వైసీపీ ఆవిర్భావం నుంచి పార్టీని అంటిపెట్టుకుని ఉన్న దర్బార్ ఇటీవల కాలంలో కొంత మంది ఆ పార్టీ నేతల ప్రవర్తన, వ్యవహారశైలి నచ్చకపోవడంతో మనస్తాపానికి గురయ్యాడు. దర్బార్ సొంత స్థలంలో సుమారు రూ.6లక్షల సొంత ఖర్చుతో ఏర్పాటు చేసిన వైఎస్సార్ విగ్రహానికి ఇప్పటికీ ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వివిధ సందర్భాలల్లో, ప్రత్యేకించి వైఎస్సార్ జయంతిరోజున నివాళులు అర్పిస్తున్నారు. అంతేకాదు వైసీపీ నాయకులు తలపెట్టే ప్రతి కార్యక్రమానికి దర్బార్ ముందువరుసలో ఉంటూ వస్తున్నారు. ఇటీవల గండిరోడ్డు నాలుగురోడ్ల కూడలి వద్ద మరుగుదొడ్ల విషయాన్ని గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమానికి విచ్చేసిన కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి దృష్టికి దర్బార్ తీసుకెళ్లారు. సమస్య పట్ల సరైన స్పందనలేకపోవడంతో దర్బార్ మనస్తాపానికి గురయ్యారు. పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తున్నా ఆ పార్టీలోని కొంత మంది నాయకులు సముచితస్థానం కల్పించకపోవడం దర్బార్‌ను ఆవేదనకు గురిచేస్తోంది. దీంతో దర్బార్ పార్టీ వీడాలనే ఆలోచనకు వచ్చినట్లు ఆ పార్టీ వర్గీ యులు చర్చించుకుంటున్నారు. ఆ మేరకు టీడీపీ అధినాయకులను దర్బార్ కలిసినట్లు వస్తున్న ఊహాగానాలపై ఆ పార్టీ కొంత మంది నాయకులు అంటీఅంటినట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినవస్తు న్నాయి. ఇప్పటికే పార్టీలోని కొంత మంది నాయకులు నియంతృత్వ దోరణి నచ్చక పార్టీని వీడారు. ముందుందు ఇదే తరహాలో టీడీపీలోకి వలసలు వెళితే వైపీపీ భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఈ క్రమంలో వేంపల్లెలో మంచి పట్టువున్న వైసీపీకి దర్బార్ వంటి బలమైన నాయకుడు వీడినా ఎలాంటి నష్టంలేదనే వాదన ఆ పార్టీ నాయకుల్లో వినవస్తోంది. నాయకుల బుజ్జగింపు దోరణిలో దర్బార్ మెత్తబడతారా లేక టీడీపీ వైపు వెళతారా అన్ని విషయవై వేచిచూడాల్సిందే. తాను పార్టీ కార్యకర్తల, అనుచరుల నిర్ణయం మేరకు కట్టుబడి ఉంటానని దర్బార్ ఈ సందర్భంగా వెల్లడించారు.

పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలి: సీపీఐ

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : సెస్, ట్రూ అప్ చార్జీల పేరుతో ఆరు నెలలకు ఒకసారి, విద్యుత్ ఛార్జీలను పెంచుతూ ప్రజలపై పెను భారాన్ని మోపుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలని సీపీఐ, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద నిరసన ధర్నా చేయడం జరిగింది. కాంగ్రెస్ రాష్ట్ర ప్రతినిధి అన్వర్, సిపిఐ మండల కార్యదర్శి రవి, పట్టణ కార్యదర్శి పిడుగు మస్తాన్‌లు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వాలు రెండు దొందు దొందుగానే వ్యవహరిస్తూ సామాన్య ప్రజల నడ్డి విరిచే కార్యాచరణకు పూనుకోవడం దారుణమని అన్నారు. కాంగ్రెస్ హయాంలో రైతులకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తే, నేడు ఈ రెండు ప్రభుత్వాలు రైతులకు స్మార్ట్ మీటర్లను బిగిస్తాం అని చెప్పడం చాలా సిగ్గుచేటని, రైతులకు స్మార్ట్ మీటర్లు బిగిస్తే రైతులకు ఉరి తాళ్లు బిగించినట్లేనని వారు పేర్కొన్నారు. ఈ ఆలోచనలను విరమించుకొని, సెస్ మరియు ట్రూ అప్ చార్జీల పేరుతో చేస్తున్నటువంటి దోపిడిని వెంటనే నిలుపుదల చేయాలని వారు డిమాండ్ చేస్తూ! ప్రజలపై ఇదేవిధంగా పెను భారాన్ని మోపుతూ ఉంటే, ప్రజలను చైతన్యం చేసి ఒక కొత్త ఉద్యమానికి పూనుకుంటామని వారు హెచ్చరించారు. అనంతరం విద్యుత్ అధికారులు ఎల్లయ్యకి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏరియా కార్మిక సభ్యులు కేశవ, చెన్నయ్య, ప్రసాదు, ఓబులేసు, షాహిదా, గురమ్మ, జ్యోతి, రంగాచారి, విష్ణు, శ్రీనివాసులు, యువజన కాంగ్రెస్ కార్యకర్తలు ముజాహిద్, రఫీ, సోహెల్ పాల్గొన్నారు.

దుస్తుల పంపిణీ

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : కలసపాడు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎగువ రామాపురం నందు చదువుతున్న బాలబాలికలు 377 మందికి పోరుమామిళ్లలోని ఫౌండేషన్ ఫర్ చిల్డ్రన్ ఇన్ నీడ్ సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ గీత, తోమాస్ రెడ్డి చిత్తా దంపతులు ఉచితంగా దుస్తులు పంపిణీ చేశారు. వీటిని సంస్థ ప్రతినిధులు జి.శ్రీకాంత్ రెడ్డి, ఎల్ ప్రసాదరెడ్డిలు పిల్లల కు అందజేశారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ ఎఫ్. సి. ఎన్. సంస్థ ద్వారా గత 20 సంవత్సరాలుగా విద్య, వైద్యం, ఉపాధి రంగాలలో సేవలంది స్తున్నామని అందులో భాగంగానే ఈ దుస్తుల పంపిణీ కార్యక్రమం చేపట్టామ న్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యుడు కమల్, ఉపాధ్యా యులు, విద్యార్థులు హాజరై సంస్థ వ్యవస్థాపకులకు కృతజ్ఞతలు తెలిపారు.

విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలి

విశాలాంధ్ర-కొండాపురం: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఇప్పటివరకు 7సార్లు విద్యుత్ చార్జీలు పెంచి పేద ప్రజల నడ్డి విరిచిందని సీపీఐ మండల కార్యదర్శి మనోహర్ బాబు పేర్కొన్నారు. విద్యుత్ చార్జీల పెంపును నిరసిస్తూ శుక్రవారం తహసీల్దార్ శోభన్‌బాబుకు వినతిపత్రం అందచేశారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యుత్ చార్జీలు పెంచడంతో పాటు ట్రూ ఆప్ చార్జీలు, సర్ చార్జీలు అని విపరీతంగా పేద ప్రజల నుండి బిల్లులు వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. వెంటనే విద్యుత్ చార్జీలు తగ్గించాలని, అదేవిధంగా వ్యవసాయ మోటార్‌లకు మీటర్‌ల ఏర్పాటు ఉపసంహరించుకోవాలని లేనిఎడల పెద్దఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల ఉపాధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, రైతుసంఘం మండల అధ్యక్షులు జయంతు, అరుణ్, కార్తీక్, కిషోర్, సుబ్బారెడ్డి, ఖాదర్, రామాంజల్ తదితరులు పాల్గొన్నారు.

పంటల భీమా మంజూరు

విశాలాంధ్ర - కమలాపురం : మండలంలోని 2022 సంవత్సరం ఖరీఫ్ సీజన్‌కు గానూ వ్యవసాయ మరియు ఉద్యానవన పంటలకు సంబంధించి వై యస్ ఆర్ ఉచిత పంటల భీమా కింద 2.17కోట్లు మంజూరైంది అని మండల వ్యవసాయ అధికారి సరస్వతి తెలిపారు. శుక్రవారం ఆమె ఓ ప్రకటన తెలియజేస్తూ దిగుబడి ఆధారంగా నష్టపోయిన పంటలకు సంబంధించి 1.76కోట్లు. వాతావరణ పరిస్థితుల కారణంగా దెబబతిన్న పంటలకు సంబంధించి 40.89 లక్షలు మంజూరైంది. కమలాపురం మండల పరిధిలో మొత్తం 827 మంది రైతులకు గానూ 1215.28 ఎకరాలకు 2.17 కొట్లు మంజూరైనది అని ఆమె పేర్కొన్నారు ఇందులో పత్తి (వర్షాధారం), వేరుశనగ, ఉల్లి, కంది, చీని లేదా బత్తాయి పంటలకు పంటల భీమా మంజూరు కావడం జరిగినది. ఉచిత పంటల భీమా నగదు ను జులై 8 వ తేదీన రైతుల ఖాతా లలో జమ అవుతుంది అని తెలిపారు. రైతులు జాబితాలను పరిశీలించి అభ్యంతరాలను జులై 3 వ తేదీ లోగా ఆర్‌బికె సిబ్బందికి తెలియచేయాలని మండల వ్యవసాయ అధికారి తెలిపారు.

బెడిసికొట్టిన అధికారుల వ్యూహం: కాంగ్రెస్

విశాలాంధ్ర-కడప: పులివెందుల పట్టణంలో వర్షపునీరు వెళ్లేందుకు చేపట్టిన అధికారుల వ్యూహం బెడిసికొట్టిం దని కాంగ్రెస్‌పార్టీ పులివెందుల అసెంబ్లీ నియోజ కవర్గ ఇన్‌చార్జి వేలూరు శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. పట్టణ పరిధి లోని శ్రీవారి ఆలయ సమీపంలో నిర్మాణదశలో ఉన్న అండర్ గ్రౌండ్ సిస్టమ్ ను శుక్రవారం ఆయన ఆ పార్టీ నాయకులు తిరుపాల్‌రెడ్డి, మహేంద్రలతో కలిసి పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ శ్రీరామా థియేటర్ వైపు నుంచి వచ్చే వర్షపు నీరు ఎవ్వరికీ ఎలాంటి ఇబ్బంది లేకుండా ఇక్కడ అండర్ గ్రౌండ్ సిస్టమ్ ఏర్పాటు చేస్తున్నారన్నారు. అయితే అధికారుల ఆనాలోచిత నిర్ణయాల వల్ల ఈ ప్లాన్ అట్టర్ ప్లాప్ అయిందని ఆ ప్రాంత వ్యాపారులు చెబుతున్నట్లు శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. అవగాహనాలేమి అధికారుల తీరు పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. తమ కుటుంబానికి నాలుగు దశాబ్దాలుగా అండగా ఉంటు వస్తున్న ప్రజానీకానికి ముఖ్యమంత్రి ఎంతో ఉన్నతాశయంతో మేలు చేయాలన్న తలంపునకు అధికారులు గండికొట్టడం సరికాదన్నారు. ఇప్పటికైన అండర్ గ్రౌండ్ సిస్టమ్ ఏర్పాటుపై అధికారులు మరోమారు పునరాలోచించుకోవాలని ఆయన కోరారు.

ప్రవీణ్‌పై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: నియోజికవర్గంలో కేవలం రాజకీయ ఉనికి కోస మే ఎమ్మెల్యేయ రాచమల్లు ప్రసాద్ రెడ్డి కుటుంబంపై టీడీపీ ఇంచార్జ్ ప్రవీణ్ కుమార్ రెడ్డి హత్యారోపణలు చేస్తున్నారని కౌన్సిలర్ భూమిరెడ్డి వంశీ ధర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్యాల యంలోని ఛైర్మెన్ ఛాంబర్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే రాచమల్లు కుటుంబసభ్యులు భూమాఫియా వల్ల ప్రొద్దుటూరులో మూడు హత్యలు జరగబోతున్నాయన్న వ్యాఖ్యలు చేయడం సరైంది కాదన్నా రు. ముగ్గురిని హత్య చేస్తున్నారని తెలిసి కూడ ప్రవీణ్ పోలీసులకు ఎందుకు ఫిర్యాదు చేయలేదని ప్రశ్నించారు. హత్యలు జరుగుతాయని తన దగ్గర పూర్తి సమాచారం ఉందని పత్రికాముఖం గా తెలియజేయడంలో ప్రవీణ్ ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. తక్షణమే ప్రవీణ్ దగ్గర ఉన్న పూర్తి సమాచారాన్ని పోలీసులకు చేరవేసి వారి ప్రాణాలను కాపాడాల్సిన ప్రవీణ్‌కుమార్ రెడ్డిపై ఉందన్నారు. ప్రవీణ్‌పై తక్షణమే పోలీసు లు చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో ఎమ్మెల్యే నేతృత్వంలో వేలాదిమంది వైసీపీ శ్రేణులతో సోమవారం నుండి సత్యాన్వేశన చేపడతామని పేర్కొన్నారు.

విద్యుత్ భవనం ఎదుట అఖిలపక్షం ధర్నా

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: విద్యుత్ చార్జీల పెంపు ఆపాలంటూ సీపీఐ ఏరియా కార్యదర్శి పి.సుబ్బరాయుడు అధ్యక్షతన విద్యుత్ భవన్ ఎదుట అఖిలపక్షం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సంధర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి.రామయ్య మాట్లాడుతూ కేంద్రంలోని బిజేపీ ప్రభుత్వం విద్యుత్ నూతన సవరణ చట్టం పేరుతో వ్యవసాయ పంపు సెట్లకు స్మార్ట్ మీటర్లు బిగించి గృహవసరాలకు వినియోగించే కరెంట్ మీటర్లకు రీచార్జ్ విధానం తెచ్చి రూ.21వేల కోట్లు ప్రైవేటు కంపెనీలకు ఆదాయాలు తెచ్చి తద్వారా ఆయా కంపెనీల ద్వారా రానున్న ఎలక్షన్స్‌కు ఎన్నికల ఫండ్ కోసం కుట్రలు పన్నుతున్నదన్నారు. ఈ కుట్రలో వైసీపీ ప్రభుత్వం కూడ భాగస్వామ్యం అయిందని ఆరోపించారు. రాష్ట్రంలో కూడ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి స్మార్ట్ మీటర్లు బిగింపుకు పూనుకున్నారన్నారు. సీపీఎం కార్యదర్శి సత్యనారాయణ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీలకు పరిశ్రమలకు రాయితీలు అచ్చే పరిస్థితి ఇక ఉండదని తక్షనం ఈ విధానం రద్దు చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నజీర్ అహ్మద్ మాట్లాడుతూ 65ఏళ్లుగా ప్రభుత్వ రంగ సంస్థలు సామాన్యులను ఆదుకుంటుంటే మోడి మాత్రం ప్రజలను దివాళా తీయిస్తున్నాడన్నారు. ఆమ్‌ఆద్మీ పార్టీ దస్తగిరి ఫైజ్ మాట్లాడుతూ పేదలను మరింత పేదలుగా మార్చే విధానాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్నాయ న్నారు. మూవమెంట్ ఫర్ జస్టిస్ అండ్ పీస్ రాష్ట్ర కార్యదర్శి సలీం మాట్లాడుతూ ప్రజలు మొబైల్ ఫోన్లు రీచార్జ్ చేసుకున్నట్లు విద్యుత్ స్మార్ట్ మీటర్ల రీచార్జ్ పేరుతో మోడి, జగన్ ఇరువురు ప్రజలపై బాదుడు కార్యక్రమం చేపట్టారని తక్షణం ఈ విధానం రద్దు చేసి అధిక బిల్లులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో సీపీఐ నాయకులు చంద్రశేఖర్, మద్దిలేటి, ప్రమీళ, ఇన్సాఫ్ జిల్లా కార్యదర్శి షరీఫ్, సీపీఎం నాయకులు చెన్నారెడ్డి, కాంగ్రెస్ నేతలు ఎల్లయ్య, ఎంపీజే నాయకులు గౌస్ మొహిద్దీన్, ఏఐటీయూసీ నాయకులు యోసోబు, గోవిందారెడ్డి, కృష్ణారెడ్డి, మచ్చాశ్రీను, వీరయ్య శెట్టి, మహిళా సమాఖ్య నాయకురాళ్లు సుజాత, హుసేనమ్మ, ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షుడు సందీప్, సురేష్, సుబ్బరాయుడు పాల్గొన్నారు.

న్యాయవాదుల సమస్యలపై ఉద్యమిద్దాం రండి!!

భారత న్యాయవాదుల సంఘం పిలుపు

విశాలాంధ్ర-కడప రూరల్ : న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణం పరిష్కరించాలని భారత న్యాయవాదుల సంఘం (ఐఏఎల్) జూలై 4న రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన నిరసన కార్యక్రమంలో న్యాయవాదులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని భారత న్యాయవాదుల సంఘం కడప అన్నమయ్య ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు సి. సుబ్రహ్మణ్యం ఆర్గనైజింగ్ అధ్యక్షులు టి.ఈశ్వర్ ప్రధాన కార్యదర్శి మారుతి ప్రసాద్ రెడ్డి, కడప సిటీ అధ్యక్షులు రామ కొండయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం మధ్యాహ్నం ఐఏఎల్ కార్యాలయంలో వారు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎంతోకాలంగా పరిష్కారం కాకుండా పెండింగ్‌లో ఉన్న న్యాయవాదుల అన్ని రకాల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని న్యాయస్థానాల గేటు వద్ద జూలై 4న భారత న్యాయవాదుల సంఘం చేపట్టబోయే నిరసన కార్యక్రమానికి స్థానికంగా ఉండే బార్ సోసియేషన్ న్యాయవాదులు అందరూ కూడా పాల్గొని విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. న్యాయవాదుల పరిరక్షణ కోసం ప్రత్యేక చట్టం కావాలని, న్యాయవాదుల డెత్ బెనిఫిట్ ఐదు నుండి 10 లక్షలకు పెంచాలని, న్యాయవాదుల సంక్షేమానికి 100 కోట్లు ఇస్తామని ప్రభుత్వం చెప్పి 30 కోట్ల మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకున్నదని, చనిపోయిన న్యాయవాదుల డెత్ బెనిఫిట్ కు ప్రభుత్వం ఇవ్వాల్సిన 30 కోట్ల రూపాయల మ్యాచింగ్ గ్రాంట్ ఎంతోకాలంగా పెండింగ్ ఉందని, జూనియర్ న్యాయవాదులకు నెలనెలా ఇవ్వాల్సిన న్యాయ నేస్తం ప్రతినెల కచ్చితంగా ఇవ్వాలని తదితర సమస్యలతో పాటు న్యాయవాదులు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని వీటిని సాధించడానికి జూలై 4న రాష్ట్ర వ్యాప్త నిరసన కార్యక్రమాన్ని ఐఏఎల్ చేపట్టిందని ఈ ఉద్యమానికి న్యాయవాదులు అందరూ కూడా మద్దతు తెలిపి విజయవంతం చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కడప సిటీ ప్రధాన కార్యదర్శి అనిత, కడప అన్నమయ్య జిల్లాల సహాయ కార్యదర్శి ఖాదర్ బాషా, ఐఏఎల్ జిల్లా కమిటీ సభ్యులు సీనియర్ న్యాయవాదులు ఆనంద్ కుమార్ చిన్నయ్య టీవీ రమణ గిరిరాజా, ఖిజర్ అలీఖాన్ తదితరులు పాల్గొన్నారు.

రిమ్స్‌లో పదవీ విరమణ పొందిన డాక్టర్ పజిల్ రెహమాన్

విశాలాంధ్ర-కడప : కడప నగర శివారులోని గవర్నమెంట్ మెడికల్ కళాశాల రిమ్స్‌లో చెవి, ముక్కు మరియు గొంతు విభాగంలో పనిచేస్తున్న సీనియర్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ పజిల్ రెహమాన్ శుక్రవారం పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా పదవీ విరమణ పొందిన డాక్టర్ పజిల్‌ను మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సురేఖ ఆధ్వర్యంలో శాలువా కప్పి, గజమాలతో సన్మానించారు. వారు మాట్లాడుతు చెవి ముక్కు గొంతు విభాగానికి ఎంతో కృషి చేశారని తెలిపారు. పిజి సీట్ల కోసం ఎంతగానో కృషి చేశారన్నారు. పదవి విరమణ ప్రతి ఉద్యోగికి ఉంటుందన్నారు. మంచి ఆయుఆరోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో జీవితం గడపాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్‌లు డాక్టర్ వరలక్ష్మి, డాక్టర్ శ్రీనివాస్ నాయక్, వైద్య కళాశాల విభాగాధి పతులు డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ శంకర్ రెడ్డి, ఈఎన్టీ సిబ్బంది పాల్గొన్నారు.

మీటర్లు ఏర్పాటు నిర్ణయం చారిత్రక తప్పిదం: తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లె: వ్యవసాయ మోటార్లకు విద్యుత్ మీటర్లు బిగించాలని జగన్ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం చారిత్రక తప్పిదమని పీసీసీ మీడియా ఛైర్మన్ తులసిరెడ్డి తప్పుపట్టారు. వ్యవసాయానికి వినియోగించే విద్యుత్ మోటార్లకు మీటర్లు బిగించాలన్న పట్ల ఆయన ఫైర్ అయ్యారు. ఆయన మాట్లాడుతూ అదనపు అప్పు కోసం మోదీ ప్రభుత్వ షరతులకు లొంగి రైతుల మోటార్ల బిగిస్తే అవి ఉరితాళ్లు అవుతాయన్నారు. ఇదే విషయమై మన పొరు గు రాష్ట్రాలు తమిళనాడు, కర్నాటక, తెలంగాణలు కేంద్ర ప్రభుత్వ షరతులను అంగీకరించలేదన్నారు. జగన్ అనుకున్నట్లు మీటర్లు బిగిస్తే ఉచిత విద్యుత్ పథకాన్ని ఎత్తివేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కుట్రలో ఒక భాగమే అన్నారు. మీటర్లు బిగిస్తే కరెంటు బిల్లులు వేలల్లో వస్తాయన్నారు. అప్పుడు రైతు పరిస్థితి ఏమిటని తులసిరెడ్డి ప్రశ్నించారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో బిల్లులు చెల్లించలేక వ్యవసాయం మానుకోవాలి లేదా సామూహిక ఆత్మహత్య లు చేసుకోవాల్సి ఉందన్నారు. వ్యవసాయ పంపుసెట్లకు విద్యుత్ మీటర్లు ఏర్పాటు చేయాలన్న ఆలోచనను ప్రభుత్వం వెంటనే విరమించు కోవాలని కాంగ్రెస్ తరుపున డిమాండ్ చేస్తున్నట్లు తులసిరెడ్డి వెల్లడించారు. లేదంటే రానున్న సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి,వైసీపీ మాడిమసైపోతాయన్నారు.

కొనసాగుతున్న విరాట పర్వం

విశాలాంధ్ర-కడప: పులివెందుల శ్రీవారి ఆలయంలో విరాట పర్వం కొనసాగుతోంది. సరిగ్గా ఖరీఫ్ సమయం వచ్చే సమయానికి విరాట పర్వం పఠనం చేయ డం పరిపాటి. లోకకల్యాణం కోసం, అలాగే వర్షాల కోసం విరాట పర్వం పఠనం ప్రాధాన్యత సంతరించు కుంటుంది. ఈ సందర్బంగా సీనియర్ పాత్రికేయులు బాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ విరాట పర్వం పఠనం ద్వారా ప్రజలకు అన్ని విధాలా మేలు కలుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భావాలను అలవరచుకునేం దుకు విరాట పర్వం పఠనం చక్కగా ఉపయోగపడుతుందన్నారు. ఈ ఏడాది పొడవునా ప్రకృతి సహకరించాలని, పాడి పంటలతో పసిడి రాజులతో రైతులు తులతూగాలని ఆశిద్దాం.

కళాకారులకు ఘన సన్మానం

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: రాష్ట్ర కళాకారులకు ఘన సన్మాన కార్యక్రమాన్ని తోట్లపల్లె అచలానంద ఆశ్రమం నందు రాష్ట్ర కళాకారుల ఆధ్వర్యంలో రాష్ట్ర అవార్డు గ్రహీత హైదరాబాద్ కళాతర్న, ప్రముఖ శిల్పి గొల్లపల్లె జయన్న మరియు కళారత్న అవార్డు గ్రహీత సగిలి పుల్లయ్య ఆధ్వర్యంలో వివిధ జిల్లాల, ప్రాంతాల వారిని గుర్తించి కళాకారులకు సన్మానం, మెమోంటో లను అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా అచలానంద ఆశ్రమం పీఠాధిపతులు శ్రీశ్రీ విరజానంద స్వాముల వారు, కడప, అన్నమయ్య జిల్లాల ఈడి మరియు ఎస్సీ కార్పొరేషన్ అధికారి డా.హనుమంత్ వెంకటసుబ్బయ్య వారి చేతులమీదుగా సన్మానం కార్యక్రమం చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పల్లెల నుండి పట్టణాల వరకు కళాబృందాలను ప్రోత్సహించి కళాకారులను వారిని గుర్తించి ప్రభుత్వం వారిని అన్ని రంగాలలో ఆదుకునే విధంగా చూడాలన్నారు. కొన్ని దశాబ్దాల నుండి కళాకారులు వివిధ రంగాలలో వెనుకంజలో ఉన్నారని, కళాపోషకులను వారికి జీవనుపాధి కూడ కోల్పోతున్నారని పేరుకే కళాకారులు ఎన్నో కళలు చేపట్టిన కళాకారులకు వారికి సమాజంలో గుర్తింపు లేదని వారిని గుర్తించేవిధంగా చూడాలన్నారు. తవ్వా వెంకటయ్య మాట్లాడుతూ రాష్ట్ర తెలుగు అకాడమీ కమిటీ తరపున వారిని గుర్తించి ప్రభుత్వం దృష్టికి వీరి సమస్యలు తీసుకెళ్లేవిధంగా కృషి చేస్తానని, ప్రభుత్వం నుండి వారికి గుర్తింపు కార్డులను వచ్చే విధంగా చేస్తామన్నారు. ఈ కార్యక్రమానికి హైదరాబాద్‌కు చెందిన పీఎస్ కుమార్, శివాంజనేయ దేవాలయం అధ్యక్షులు ఎంకేబిఎస్ఆర్ సాగర్, స్వరాజ్య భూసన్ జాతీయ అవార్డు గ్రహీత సాగర్, బ్రహ్మంగారి మఠం పాఠశాల ప్రధానోపాధ్యాయులు గురువయ్య, పంచాయతీ కార్యదర్శులు ప్రభాకర్ రావు పాల్గొన్నారు.

రైతు సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం



విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: గ్రామీణ ప్రాంత రైతుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని బీజేపీ మైదుకూరు ఇంచార్జ్ మాచనూరు సుబ్బరాయుడు పేర్కొన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడి 9సంవత్సరాల సేవా సుపరిపాలన, పేదల సంక్షేమం కార్యక్రమం లో భాగంగా మండలంలోని సచివా లయం-3 పరిధిలోని బస్వాపురం, తెలుగుగంగ, వీరభద్రాపురం, సుగాలి తాండ, పాతూరు గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సంధర్బంగా ఆయన ప్రతి ఇంటింకి వెళ్లి కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ ప్రజలకు అన్నం పెట్టే రైతన్నల కష్టాలను తీర్చడంలో రాష్ట్ర ప్రభుత్వం చిన్నచూపు చూడటం బాధాకరమైన విశయం అన్నారు. రైతులకోసం కేంద్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమపథకాలు అమలు చేస్తున్నప్పటికి రాష్ట్ర ప్రభుత్వం అమలుచేయడంలో ఘోరంగా విఫలమైందన్నారు. బ్రహ్మంసాగర్‌కు పుష్కలంగా సారునీరు ఉన్నప్పటికి రైతుల పంట పొలాలకు అందించేందుకు అవసరమైన పంట కాలువలను పూర్తి చేయడానికి అవసరమైన నిధులు మంజూరు చేయాలన్నారు. ఆయన వెంట బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు చంద్ర ఓబుళరెడ్డి, రామకృష్ణ, ఈశ్వరయ్య, సుధాకర్, ఓబులేసు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా



వైవీయూ సిఈ డిగ్రీ పరీక్షా కేంద్రాల తనిఖీ



విశాలాంధ్ర-కడప వైవీయూ : యోగి వేమన విశ్వవిద్యాలయం పరిధిలో జరుగుతున్న డిగ్రీ పరీక్షలను విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య ఎన్. ఈశ్వర్ రెడ్డి తనిఖీ చేశారు. విశ్వవిద్యాలయ పరిధిలోని 57 పరీక్ష కేంద్రాలలో డిగ్రీ పరీక్షలు ఈనెల 23 నుంచి మొదలయిన విషయం తెలిసిందే. ఈ పరీక్షలకు 42,300 మంది విద్యార్థులు హాజరవుతున్నారు. ఆచార్య ఎన్.ఈశ్వర్ రెడ్డి శుక్రవారం రైల్వే కోడూరు, ఓబులవారి పల్లి, రాజంపేట డిగ్రీ కళాశాలల పరీక్షా కేంద్రాలను తనికీ చేశారు. విద్యార్థుల హాల్ టికెట్లను పరిశీలించారు. వసతులను గమనించారు. పరీక్షలను ప్రత్యక్షంగా పరిశీలించారు. పరీక్ష కేంద్రాల చీఫ్ డిపార్టెంటల్ ఆఫీసర్లతో మాట్లాడారు. పరీక్షలు కట్టుదిట్టంగా జరిగేందుకు అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

వైఎస్ఆర్ విగ్రహ ఏర్పాటుకు స్థల పరిశీలన

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక కడప రోడ్డులోని మార్కెట్ యార్డు ఆవరణంలో నూతనంగా నిర్మించిన మున్సిపల్ కార్యాలయ భవనం వద్ద దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు వీలుగా అక్కడ అనువైన స్థలాన్ని శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మూలె హర్షవర్ధన్‌రెడ్డితో కలిసి పరిశీలించారు. ఇక్కడ రూ.1.70 కోట్లతో నూతనంగా మున్సిపల్ కార్యాలయాన్ని నిర్మించిన విషయం తెలిసిందే. భవనాన్ని ఈ నెల 15న ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇక్కడ వైఎస్ఆర్ విగ్రహం ఏర్పాటు చేసి ఆవిష్కరించేందుకు వీలుగా చర్యలు ప్రారంభమయ్యాయి. కాగా ఎమ్మెల్యే వెంట కోఆప్షన్ సభ్యులు దాసరి సూర్యనారాయణరెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు కేవి సుబ్బారెడ్డి, వై.రాజారెడ్డి, వై.శ్రీధర్‌రెడ్డి, వై.భార్గవ్‌రెడ్డి, ఆర్.ఎస్.షాహీద్, గఫూర్, కాంట్రాక్టర్ రామచంద్రారెడ్డి తదితరులు ఉన్నారు.

డాక్టర్ దైవంతో సమానం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలో మెడికేర్ హాస్పిటల్ నందు ప్రతి మూడు నెలలకు ఒకసారి ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తూ ప్రజల అభినందనలు పొందుతున్న డాక్టర్ మహబూబ్ అలీ ఎంతో అభినందనీయమని టిడిపి కడప సిటీ ఉపాధ్యక్షులు కొండా సుబ్బయ్య అన్నారు. జూలై ఒకటో తారీఖున ప్రపంచ డాక్టర్స్ డే శుభ సందర్భంగా ప్రముఖ వైద్యులు డాక్టర్ మహబూబ్ అలీని ఘనంగా శాలవాతో సత్కరించడం జరిగినది. ఈ సందర్భంగా కొండా సుబ్బయ్య మాట్లాడుతూ రాబోవు రోజులలో డాక్టర్ మహబూబ్ అలీ నగరంలో పలు డివిజన్లో కూడా ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించాలని కొండా సుబ్బయ్య కోరారు. ఈ కార్యక్రమంలో రాయల్ సేవ సమితి అధ్యక్షులు అబ్దుల్ రాయల్ కరిముల్లా, నగర ప్రముఖులు కొండ్రెడ్డి జనార్ధన్ రెడ్డి, షేక్ గౌస్ పీర్, నాదెళ్ల దస్తగిరి, బండి జయ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

రైతు వేసిన పంటలకు ఇన్సూరెన్స్

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు మండలంలో 2022 సంవత్సరంలో పంటలకు గాను ఇన్సూరెన్స్ ఎర్రగడ్డలు చీనీ పత్తి మరియు కంది పంటలకు ఇన్సూరెన్స్ డబ్బులు మంజూరు చేయడమైనది. ఎర్రగడ్డలు ఎకరానికి 10180 చీనీ ఒక ఎకరానికి 9600 ప్రతి ఎకరానికి 14,667 కంది ఎకరానికి 810 రూపాయిలు ఇవ్వడం జరిగింది. మండలం మొత్తానికి దిగుబడి ఆధారంగా 1519 మంది రైతులకు రెండు కోట్ల 47 లక్షల 94 వేల 521 రూపాయి మరియు వాతావరణ ఆధారంగా భీమా క్రింద 59 మంది రైతులకు ఒక లక్ష 92, వేల 1754 రూపాయలు మంజూరు చేయడమైనదని. మీ యొక్క ఇన్సూరెన్స్ వివరాలన్నింటిని సమీప ఆర్.బి.కె ల కు లిస్టు పంపడం అయినది. మరియు జులై 8వ తేదీన ఈ మొత్తం అమౌంటు రైతుల కు జమ చేయబడుతుంది.

ఇరిగేషన్ జేటీఓ రామకృష్ణ మృతికి పుట్టా సంతాపం

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండలంలోని రేకులకుంట గ్రామానికి చెందిన మైలవరంలో ఇరిగేషన్ కార్యాలయంలో జేటీఓగా పనిచేస్తున్న ఎర్రనాగు రామానాయుడు (రామకృష్ణ (47)) గురువారం అర్ధరాత్రి ప్రొద్దుటూరు మండలంలోని లింగాపురం సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. శవ పరీక్ష అనంతరం శుక్రవారం మధ్యాహ్నం రామకృష్ణ మృతదేహాన్ని రేకులకుంటలోని వారి స్వగృహానికి తీసుకువచ్చారు. ఆయన మృతదేహానికి మైదుకూరు టీడీపీ ఇంచార్జ్ పుట్టా సుధాకర్ యాదవ్ మృతదేహానికి నివాళులు అర్పించారు. ఆయన కుమారుడు, కుమార్తె, సతీమణిని, కుటుంబసభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. అందరికి తలలో నాలుకలా ఉండే రామానాయుడు(రామకృష్ణ) చిన్న వయసు లోనే మరణించడం బాధాకరం, దురదృష్టకరం అన్నారు. వారి కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. రామకృష్ణ మృతదేహానికి బి.మఠం మండల పరిషత్ మాజీ అధ్యక్షులు మాలేపాటి సుబ్బారావు, టీడీపీ మండల అధ్యక్షులు చెన్నుపల్లె సుబ్బారెడ్డి, రామాంజినేయులు యాదవ్, తేదేపా నేతలు పెరుగు వీరయ్య యాదవ్, దాదిబోయిన సుబ్బరాయుడు యాదవ్, పెరుగునాగేంద్ర యాదవ్, మురళీయాదవ్ తదితరులు పాల్గొని మృతదేహానికి శ్రద్ధాంజలి ఘటించారు.

విద్యుత్ చార్జీలు తగ్గించకపోతే ఉద్యమం ఉధృతం

ట్రూ అప్, సర్దు బాటు ఛార్జీలు రద్దు చేయాల్సిందే: అఖిలపక్ష నేతల హెచ్చరిక

విశాలాంధ్ర-కడప రూరల్ : జగన్ పాలనలో సర్వం బాదుడేనని, ప్రజలపై భారాలు మోపుతున్న విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలని అఖిలపక్ష నేతలు డిమాండ్ చేశారు. ట్రూ అప్ చార్జీలు, సర్దుబాటు చార్జీలు పేరుతో విద్యుత్ చార్జీల పెంపు, స్మార్ట్ మీటర్ల ఏర్పాటును నిరసిస్తూ శుక్రవారం విద్యుత్ భవన్ వద్ద అఖిలపక్ష పార్టీలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. విద్యుత్ చార్జీలు తగ్గించాలని జగన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. సిపిఐ, సిపిఎం జిల్లా కార్యదర్శులు గాలి చంద్ర, చంద్రశేఖర్, టిడిపి నేతలు అమీర్ బాబు, లక్ష్మిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు సత్తార్, బండి జకరయ్య, బీసీ మహాసభ నేత అవ్వారు మల్లికార్జున, బిఎస్‌పి నేత గుర్రప్ప, వామపక్ష నాయకులు డబ్ల్యూ రాము, సుబ్బరాయుడు, జయవర్ధన్, లోక్ సత్తా శ్రీకృష్ణ, జనతాదళ్ ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ నాలుగేళ్లలో జగన్ ప్రభుత్వం ఏడుసార్లు విద్యుత్ చార్జీలు పెంచి ప్రజల నడ్డి విరిచారని విమర్శించారు. వినియోగించిన విద్యుత్ బిల్లులే కాకుండా ఫిక్స్ చార్జీలు, కస్టమర్ చార్జీలు, సర్ చార్జీలు, విద్యుత్ సుంకం, సర్దుబాటు చార్జీలు, ట్రూ అప్ చార్జీల పేరిట రాష్ట్ర ప్రభుత్వం అధిక వసూళ్లకు పాల్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అప్పుల కోసం కేంద్రం చెప్పినట్లు జగన్ ప్రభుత్వం తలాడిస్తూ వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగిస్తున్నారని, ఇళ్లకు కూడా స్మార్ట్ మీటర్‌లు బిగించి కార్పొరేట్ కంపెనీలకు వేల కోట్లు దోచి పెట్టేందుకు జగన్ ప్రభుత్వం సన్నద్ధం కావడం దారుణమన్నారు. ఆదానీ స్మార్ట్ మీటర్ల కంపెనీ ప్రారంభించడం, స్మార్ట్ మీటర్లు పెట్టాలని మోడీ ఆదేశించడం, జగన్ ప్రభుత్వం స్మార్ట్ మీటర్ల టెండర్లు పిలవడం ఇవన్నీ అదాని కంపెనీకి ప్రజల సొమ్మును ధారాదత్తం చేసే కుట్రలో భాగమేనన్నారు. బహిరంగ మార్కెట్లో అధిక రేట్లకు విద్యుత్ కొనుగోలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం అవినీతికి పాల్పడుతున్నదన్నారు. ప్రతిపక్షంలో ఉండగా బాదుడే బాదుడని విమర్శించిన జగన్మోహన్ రెడ్డి విద్యుత్ దోపిడీ దొంగగా మారాడన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల బాదుడుపై ప్రజలు మరో విద్యుత్ ఉద్యమానికి సమాయత్తం కావాలన్నారు. విద్యుత్ సర్దుబాటు చార్జీలు , స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా సాగుతున్న ఉద్యమంలో అన్ని వర్గాల ప్రజలు రోడ్లపైకి రావాలన్నారు. జగన్ విద్యుత్ బాదుడు గోడును సీఎంకు చెప్పేందుకు జులై 5వ తేదీన సమాయత్తం కావాలన్నారు. విద్యుత్ చార్జీలు తగ్గించేంతవరకు దున్నిపారిగా ఉద్యమాన్ని ఉధృతంకు శ్రీకారం చుడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, సిపిఎం నగర కార్యదర్శులు యన్ వెంకట శివ,రామ్మోహన్, కాంగ్రెస్ నగర అధ్యక్షులు విష్ణు ప్రియతమ్ రెడ్డి, సిపిఐ నగర సహాయ కార్యదర్శులు కెసి బాదుల్లా, మద్దిలేటి అఖిలపక్ష పార్టీల, ప్రజాసంఘాల నాయకులు సిహెచ్ఆర్డీ శివారెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, టక్కోలి మనోహర్ రెడ్డి, సావంత్ సుధాకర్, ఓబయ్య,శంకర్ నాయక్ ,భాగ్యలక్ష్మి, ఐయన్ సుబ్బమ్మ, రాజమణి, సిఆర్‌వి ప్రసాద్, నారాయణ, పాపిరెడ్డి,శివకుమార్, చంద్రారెడ్డి, డియం ఓబులేసు, రాహుల్, చైతన్య , నారాయణరెడ్డి, సుబ్బరాయుడు, వినోద్, యేసు రత్నం, పుల్లయ్య, సాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్‌ఛార్జీలు తగ్గించాలని వినతి

విశాలాంధ్ర-యర్రగుంట్ల : పెంచిన విద్యుత్ ఛార్జీలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం మండల రెవెన్యూ కార్యాలయం వద్ద సీపీఐ నేతలు నిరసన వ్యక్తం చేసి అనంతరం తాహసీల్దార్ నాగేశ్వరరావుకు ఓ వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కార్యవర్గ సభ్యులు ఎంవి సుబ్బారెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం నాలుగేళ్ల కాలంలో ఏడు దఫాలు విద్యుత్ ఛార్జీలు పెంచి పేద, మధ్యతరగతి ప్రజలను ఆర్థికంగా ఇబ్బందులకు గురిచేసిందని ఆరోపించారు. మరోవైపు కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజల్, వంటగ్యాస్ ధరలను పెంచి ప్రజలపై మోయలేని భారాన్ని మోపడాన్ని తమ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తోందన్నారు. ప్రజలపై సుమారు రూ.20వేల కోట్ల భారాన్ని మోపడం ఎంతవరకు సబబని ఆయన ప్రశ్నించారు. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించాలని ఆలోచించడం దుర్మార్గమైన చర్య అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు చాంద్ బాష, రాధాకృష్ణ, సీపీఐ నాయకులు ప్రతాప్, మోహన్, వెంకటేష్ పాల్గొన్నారు.

పవన్ కళ్యాణ్‌పై వ్యక్తిగత విమర్శలు తగదు

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ చేపట్టిన వారాహి యాత్రలో వస్తున్న ప్రజా స్పందన చూసి ఓర్వలేక వైసిపి నాయకులు వ్యక్తిగత విమర్శలు టార్గెట్ చేయడం సిగ్గుచేటని, రాష్ట్ర అభివృద్ధికి మీరు ఏమి చేశారో బహిరంగంగా చెప్పాలని కేవలం బటన్ నొక్కడం తప్ప అభివృద్ధి శూన్యమని అధికారం ఉంది కదా అని వ్యక్తిగత విమర్శలు చేయడం వైసీపీ నాయకులకు తగదని రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గ జనసేన పార్టీ యువ నాయకులు అతికారి దినేష్ అన్నారు. వైసిపి నాయకులు పవన్ కళ్యాణ్‌ని విమర్శించే ముందు మీ కుటుంబంలో చరిత్ర తెలుసుకొని మనం ఎంతవరకు కరెక్ట్‌గా ఉన్నామో తెలుసుకొని మాట్లాడాలని తప్ప అధికారం శాశ్వతం కాదు మీ దౌర్జన్యాలను మీ దోపిడీలను ప్రజలు అన్ని గమనిస్తున్నారని ఆయన అన్నారు. రాష్ట్ర మంత్రులు మీడియాలో మాట్లాడేటప్పుడు ఒక రాష్ట్ర మంత్రిగా ఉన్నామని ఇంకిత జ్ఞానం లేకుండా ప్రెస్‌మీట్‌లో నోటికి ఎలా వస్తే అలా మాట్లాడడం సిగ్గుచేటు అని మీరు రాష్ట్ర మంత్రులుగా ఉన్నారని గుర్తుంచుకోవాలని రాజంపేట నియోజకవర్గ జనసేన పార్టీ యువ నాయకులు అతి కారి దినేష్ పేర్కొన్నారు. వైసీపీ పార్టీ అధికారం కోల్పోవడం ఖాయమని ఆయన అన్నారు. కేవలం రాష్ట్ర ప్రజలకు బటన్ నొక్కుతున్నాము ప్రజలు మా వైపు ఉన్నారని వైసిపి వారు అనుకోవడం సిగ్గుచేటని రాష్ట్ర అభివృద్ధి శూన్యము అని ఆయన అన్నారు.

అనాథలకు చేస్తున్న సేవలు అభినందనీయం



విశాలాంధ్ర-కాశినాయన : మండలంలోని ఓబుళాపురం గ్రామం సమీపంలో ఉన్న వివేకానంద సేవాశ్రమంలోని అనాథలకు రామకృష్ణారెడ్డి, రామతులసిలు చేస్తున్న సేవలు అభినందనీయమని కడప రామకృష్ణ మిషన్ కార్యదర్శి స్వామి భీతిహరానంద తెలిపారు.. శుక్రవారం స్వామిజీ ఆశ్రమాన్ని సందర్శించి వివేకానందుడి విగ్రహాన్నికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అక్కడ వారి బాగోగులు గురించి తెలుసుకుని, వారితో ముచ్చటించారు. ప్రశాంతమైన వాతావరణంలో ఆశ్రమం చాలా అద్భుతంగా ఉందన్నారు. జీవితం చివరి దశలో మంచానికే పరిమితమైన వారికి కూడా ఆశ్రమం నిర్వాహకులు అందిస్తున్న సేవలు వర్ణనాతీతమన్నారు. అనంతరం స్వామీజీకి ఆశ్రమం వ్యవస్థాపకులు పాపిజెన్ని రామకృష్ణారెడ్డి వివేకానందుడి ప్రతిమను బహుకరించారు. ఈ కార్యక్రమంలో స్వామి జయగోపాలానంద, శివరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చేపల వేట నిషేధ కాలాన్ని అమలు చేయాలి :టీడీపీ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ప్రతి సంవత్సరం జులై, ఆగస్టు నెలలో చేపల వేట నిషేధ కాలాన్ని రాష్ట్ర వ్యాప్తంగా తప్పని సరిగా అమలు చేయాలని టీడీపీ బెస్త సాధికార కమిటీ రాష్ట్ర కన్వీనర్ యాటగిరి రాంప్రసాద్ మత్స్య శాఖ అధికారులను కోరారు. శుక్రవారం నాడు కడప తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యాటగిరి రాంప్రసాద్ మాట్లాడుతూ జూలై, ఆగస్టు నెలలో చేపలు గుడ్డు పెట్టే దశ కాబట్టి ప్రతి చేప తన స్వభావాన్ని బట్టి లక్షలలో పిల్లలను ఉత్పత్తి చేస్తాయన్నారు. మత్స్య సంపదను కాపాడుకునేందుకు గత ప్రభుత్వాలు ఈ సమయాన్ని నిషేధ కాలంగా నిర్ణయించాయన్నారు. అప్పటి నుండి ఈ నిర్ణయాన్ని అధికారికంగా కొనసాగిస్తూ వస్తున్నారని పేర్కొన్నారు. కాగా ఈ నిర్ణయానికి కొందరు తూట్లు పొడుస్తూ చేపల వేటకు సమాయత్తం అవుతున్నారన్నారు. కడప, అన్నమయ్య జిల్లాల సరిహద్దుల్లో ఉన్న సోమశిల రిజర్వాయర్‌లో ఇలాంటి తంటు నిరాటంకంగా కొనసాగుతున్నదని ఇదే కనుక జరిగితే చేప పిల్లలు అంతరించి మత్స్య సంపద నాశనం అవుతుందన్నారు. కావున ఈ నిషేధ కాలంలో చేపల వేట జరగకుండా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి చేపలు పట్టే వారిని పంపించి వేయాలని కోరారు. లేని పక్షంలో తాము చేపలు పట్టే ప్రాంతాలకు వెళ్లి ఆందోళన చేసి నిర్బంధంగా పంపించి వేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ బెస్త సాధికార కమిటీ రాష్ట్ర సభ్యులు మానా చంద్రశేఖర్, ఆవుల వెంకటేష్, పోలి సాయి, వర్దిబోయిన రాము, చింతకాయల గణేష్, తిరుమలేశు తదితులున్నారు.

టీడీపీతోనే భవిష్యత్‌కు గ్యారంటీ కార్యక్రమంలో 'భూపేష్'

విశాలాంధ్ర-జమ్మలమడుగు : జమ్మలమడుగు మున్సిపాలిటీ పరిధిలోని 13, 14వ వార్డులో భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చదిపిరాళ్ళ భూపేష్, సుబ్బరామిరెడ్డి, సాయిబాబా, రాజేశ్వరి దేవి స్వాములకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా భూపేష్ రెడ్డి మాట్లాడుతూ మహానాడు వేదిక సాక్షిగా మినీ మేని పోస్ట్ ను ప్రకటించడం జరిగింది. తెలుగుదేశం పార్టీ ప్రకటించిన భవిష్యత్తు గ్యారెంటీ లోని సంక్షేమ పథకాల ద్వారా ప్రతి కుటుంబానికి సంవత్సరానికి 1,22,000 వేల రూపాయల ఆదాయం అందబోతుందన్నారు. అన్నదాతకు 20,000, 18సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు ఆడబిడ్డ నిధి ద్వారా 18,000, తల్లికి వందనం ద్వారా ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతూ ఉంటే ఒక్కొక్కరికి 15000, రూపాయలు, దీపం పథకం క్రింద ప్రతి కుటుంబానికి మూడు ఉచిత సిలిండర్లు ఇవ్వడం జరుగుతుంది. మహిళలకు బస్సులలో ఉచిత ప్రయాణం కల్పించడం జరిగింది. మినీ మేనిఫెస్టోను వివరించడం జరిగింది. అధికారంలోకి రావడానికి జగన్మోహన్ రెడ్డి అబద్ధపు హామీలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యుత్ చార్జీలు, బస్ చార్జీలు, చెత్త పనులను పెంచి పేద మధ్యతరగతి వారిని ఇబ్బందులను గురి చేయడం జరిగింది. రాబోయే ఎన్నికలలో ఈ ప్రభుత్వాన్ని బుద్ధి చెప్పి చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా చేసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అలాగే సైకిల్ గుర్తుకు ఓటు వేసి నన్ను ఎమ్మెల్యేగా గెలిపించాలని భూపేష్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, ఓబుల్ రెడ్డి, శివ, గుర్రప్ప, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మండల జేసీఎస్‌గా టేకూరు రమణా రెడ్డి

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైఎస్ఆర్ జిల్లాలో జగనన్న సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు ఇన్చార్జిలను నియమిస్తూ వైసీపీ కేంద్ర కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. పోరుమామిళ్ళ మండలానికి సర్పంచు టేకురు రమణా రెడ్డిని నియమించారు.

కర్షకులకు తీపికబురు

- గతేడాది ఖరీఫ్ పంటల బీమా మంజూరు
- 8వ తేదీన రైతుల ఖాతాల్లో జమ
- మండలానికి రూ.7.097 కోట్లు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : గత ఏడాది ఖరీఫ్‌లో వ్యవసాయ, ఉద్యాన పంటలు సాగు చేసి ప్రకృతి విపత్తులు, ప్రతికూల వాతావరణంలో దిగుబడి నష్టపోయిన రైతులను ఆదుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వచ్చింది. పారిశ్రామిక ప్రాంతంగా పేరుగాంచిన ఎర్రగుంట్ల మండలానికి సంబంధించి మొత్తంగా రూ.7.097 కోట్లు మంజూరైంది. ఈ మొత్తాన్ని ఈ నెల 8వ తేదీన కర్షకుల ఖాతాల్లో జమ చేసేందుకు సంబందిత అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందుకు సంబందించి రైతు భరోసా కేంద్రాల్లో జాబితాలను అందుబాటులో ఉంచారు. రైతు పేరు, పంట, విస్తీర్ణం, బ్యాంకు ఖాతాల్లో తప్పులుంటే సరిదిద్దుకునేలా వెసులుబాటు కల్పించారు. వెంటనే రైతులు ఆర్‌బికెల వద్దకు వెళ్లి పరిశీలించుకోవాలని వ్యవసాయశాఖ స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో మండలానికి సంబందించి మంజూరైన పంటల బీమా వివరాలను మండల వ్యవసాయ శాఖ అధికారి ఎస్.శ్రీకాంత్‌రెడ్డి శుక్రవారం వెల్లడిం చారు. గతేడాది ఖరీఫ్‌లో 4,933.9 ఎకరాల్లో పత్తి పంట దెబ్బతిన దంతో ఎకరాకు రూ.12,560చొప్పున రూ.619.7లక్షలు, కంది 323.8ఎకరాలకు గాను ఎకరాకు రూ.812 చొప్పున రూ.2.6 లక్షలు, చీనీ 693.9 ఎకరాల్లో దెబ్బతింది. ఎకరాకు రూ.9,600 చొప్పున 66.6లక్షలు అలాగే వేరుశనగ 38.89 ఎకరాల్లో దెబ్బతినగా రూ.2,450 చొప్పున రూ.95వేలు, 195.62 ఎకరాల్లో దెబ్బతిన్న ఉల్లిపంటకు ఎకరాకు రూ.10,180 చొప్పున రూ.19.91లక్షలు మంజూరైంది. మొత్తంగా మండలంలో 6,186.11 ఎకరాల్లో పంటలు దెబ్బతిన్న కారణంగా భీమా మొత్తాలు అందనున్నాయి.

రాహుల్ గాంధీని అడ్డుకోవడం దారుణం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : మణిపూర్లో రాహుల్ గాంధీ కాన్వాయ్‌ని పోలీసులు అడ్డుకోవడాన్ని నిరసిస్తూ శుక్రవా రం ఉదయం కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు విష్ణు ప్రీతం రెడ్డి ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్టాండ్ అంబేద్కర్ సర్కిల్లో నిరసన కార్యక్ర మం చేపట్టడం జరిగింది. ఘర్షణలకు కేంద్ర బిందువైన చుర్చాం ద్పుర్ జిల్లాకు బయలుదేరిన రాహుల్ గాంధీని మార్గమధ్యంలోనే పోలిసులు అడ్డుకున్నారు. ఇది చాలా దారుణమన్నారు. జరుగుతున్న రావణ కాష్టం గురుంచి మోడీ స్పందించక పోగా పరామర్శ కోసం వెళ్ళిన ప్రతిపక్ష నాయకుని అడ్డుకోవడం చాలా హేయమైన చర్యగా ఆయన అభివర్ణించారు. మోడి ఇలాంటి పరిస్థితుల్లో మణి పూర్ గురించి స్పందించకుండా అమెరికా పర్యటన చేయడం ఏంటని దుమ్మెత్తి పోశారు. మోడి ప్రభుత్వం దేశంలో శాంతి బద్రతలని కాపాడటంలో పూర్తిగా విఫలమైందని మోడీ ప్రధానిగా కొనసాగేందుకు మోడీ ఏమాత్రం అర్హుడు కాడని ఆయన విమర్శించారు. మోడీ మీరు రోజులు లెక్కపెట్టకొంది మీకు ఓటమీ చాలా దగ్గరలో ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఛార్లెస్, కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు పుల్లయ్య, ఎన్‌ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు బాబు, సుబ్బారెడ్డి, హ్యూమన్ రైట్స్ పాలగిరి శివ, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉప అధ్యక్షుడు మధురెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుశీల్ కుమార్, నగర మహిళ అధ్యక్షురాలు లావణ్య, కోపురి శ్రీనివాసులు, కార్మిక నాయకులు అశోక్, ఉదయ్, హబీబుల్లా, సీనియర్ నాయకులు చంద్ర శేఖర్ రెడ్డి, సత్తార్, ఆనంద్, డీసీసీ ప్రధాన కార్యదర్శి ప్రసాద్ గౌడ్, ఎన్‌ఎస్‌యుఐ నాయకులు మహేష్, యస్ సి సెల్ శ్రీనివాసులు, బీసీ సెల్ కుళ్ళయప్ప, యూత్ కాంగ్రెస్ ఆర్టీఐ జిల్లా అధ్యక్షుడు నరసింహులు, ఇంకా పెద్ద ఎత్తున కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

నా స్థలం నాకు ఇప్పించాలి ఆర్డీవోకు మునెమ్మ వినతి

విశాలాంధ్ర-కడప: లక్కీ డిప్‌లో తనకు లభించిన స్థలాన్ని నాకే ఇప్పించాలని కోరుతూ బాధితురాలు వీరపునాయునిపల్లెకు చెందిన వద్దిరెడ్డి మునెమ్మ ఆర్డీవో వెంకటేసులకు విన్నవించారు. పులివెందుల ఆర్డీవో కార్యాలయంలో శుక్రవారం మునెమ్మ ఆర్డీవో వెంకటేసులును కలిసి సమస్యను వివరించారు. ఈ సందర్భంగా మునెమ్మ మాట్లాడుతూ మూడు దశాబ్దాల క్రితం తమ సమీపం బంధువులు సుబ్బారెడ్డితో పాటు మరో ముగ్గురు వ్యక్తులు కలిసి చీటి ఏర్పాటు చేశారన్నారు. ఆ చీటిలో తనతో పాటు తన సోదరి ఆదిలక్షుమ్మలను సభ్యులుగా చేర్చుకున్నారన్నారు. చీట్‌లో లక్కిడిప్ ద్వారా తనతో పాటు తన సోదరికి ఒక్కొక్కరికి ఐదుసెంట్ల చొప్పున మొత్తం 10 సెంట్ల స్థలం కేటాయించి అందుకు రిజిస్ట్రేషన్ కూడా చేయించాల్సి ఉందన్నారు. కానీ ఇంత వరకు ఆ నలుగురు చిట్ నిర్వాహకులు ఒకరిపై ఒకరు వేసుకుంటూ రిజిస్ట్రేషన్ చేయించలేదన్నారు. కానీ తన సోదరి మరణించిందని ఆ స్థలం కూడా తన పేరిట రాయించాలని కోరుతున్నానన్నారు. విచారించి తమకు న్యాయం చేయాలని ఆర్డీవోను కోరానన్నారు.

ఆర్డీవో వివరణ: వీరపునాయునిపల్లెకు చెందిన వద్దిరెడ్డి మునెమ్మ స్థల విషయమై ఆర్డీవో వెంకటేసులును విశాలాంధ్ర వివరణ కోరింది. మునెమ్మ స్థల విషయమై విన్నవించుకున్న మాట వాస్తవమేనన్నారు. మునెమ్మ విన్నపం మేరకు స్థల విషయమై తాను విచారిస్తానని ఆర్డీవో వివరణ ఇచ్చారు.

రూ.10.32కోట్ల పంటల బీమా మంజూరు

విశాలాంధ్ర-లింగాల: లింగాల మండలానికి రూ.10.32 కోట్లు పంట బీమా మంజూరైందని వ్యవసాయాధికారి రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2022-23 ఖరీఫ్‌లో పత్తి, కంది, ఉల్లి, చీనీ, వేరుశనగ పంటలు సాగు చేసి నష్టపోయిన రైతులకు బీమాను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. 3862 మంది రైతులకు రూ.11820 ఎకరాలకు సంబంధించి రూ.10.32కోట్లు బీమా మొత్తం మంజూరైందన్నారు. పత్తిపంటకు సంబంధించి ఎకరాకు రూ.8883లు, కంది పంటకు ఎకరాకు రూ.812లు, అలాగే ఉల్లిపంటకు ఎకరాకు రూ.10180లు, వేరుశనగ పంటకు ఎకరాకు రూ.1992లు, ఉద్యాన పంట చీనీ చెట్లకు ఎకరాకు రూ.9600లు చొప్పున బీమా మంజూరైందన్నారు. రైతులు సంబంధించిన జాబితాను ఆయా పరిధిలోని ఆర్‌బికెలలో అందుబాటులో ఉంచామన్నారు.

విద్యుత్ చార్జీలను తగ్గించకపోతే ప్రజా ఉద్యమం: సీపీఐ

విశాలాంధ్ర-కడప: పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించపోతే ప్రజా ఉద్యమం తప్పదని సీపీఐ హెచ్చరించింది. ట్రూఅప్ చార్జీల పేరిట ప్రజలను ప్రభుత్వం దోచుకుంటోందని ఆరోపించింది. అలాగే విద్యుత్ చార్జీలను తగ్గించడంతో పాటు స్మార్ట్‌మీటర్ల ఏర్పాటును ఉపసంహరించుకోవాలంటూ డిమాండ్ చేసింది. సీపీఐ పులివెం దుల ఏరియా సమితి ఆధ్వర్యంలో నియోజకవర్గ పరిధిలోని వివిధ మండలాలల్లో సంబంధిత విద్యుత్ అధికారులకు వినతులు అందించే కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భం గా ఏరియా కార్యదర్శి వెంకటరాములు, తొండూరు మండల కార్యదర్శి మిద్దె మురళీలు మాట్లాడుతూ నాలుగేళ్లలో జగన్ ప్రభుత్వం ఏడు సార్లు విద్యుత్ చార్జీలను పెంచిందన్నారు. ఎన్నికల ముందు తాము అధికారంలోకి వస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ విద్యుత్ చార్జీలను పెంచమంటూ అప్పటి ప్రతిపక్షనేతగా జగన్ వివిధ సందర్భాలల్లో హామీనిచ్చారన్నారు. ప్రస్తుతం జగన్ వాలకం చూస్తే ఇచ్చిన హామీలో మాటతప్పారన్నారు. వ్యవసాయ పంపుసెట్లకు విద్యుత్ మీటర్లు ఏర్పాటు చేసి కార్పోరేట్ శక్తులు కోట్లాది రూపాయలు దోచిపెట్టేందుకు జగన్ ప్రభుత్వం సన్నద్ధం కావడం దుర్మార్గమన్నారు. అదానీ స్మార్ట్ మీటర్లు కంపెనీ ప్రారంభించడం, స్మార్ట్ మీటర్లు పెట్టాలని మోదీ ఆదేశించడం జగన్ ప్రబుత్వం స్మార్ట్ మీటర్ల టెండర్లు పిలవడం ఇవన్నీ అదాని కంపెనీకి ప్రజల సొమ్మును దారాదత్తం చేసే కుట్రలో భాగమేనన్నారు. అధికారం లోకి వచ్చిన తర్వాత మాట మార్చడం శోచనీయమన్నారు. బహిరంగ మార్కెట్‌లో అధిక రేట్లకు విద్యుత్ కొనుగోలు చేస్తూ ప్రభుత్వం అవినీతదికి పాల్పడుతోందని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల బాదుడుపై ప్రజలు మరో విద్యుత్ ఉద్యమానికి సమాయాత్తం కావాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏరియా సహాయ కార్యదర్శి బాషా, ఈశ్వరయ్య, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర



అన్నమయ్య జిల్లా

విద్యుత్తు చార్జీలు తగ్గించడం చేతకాకపోతే దిగిపోవాలి: సిపిఐ, సిపిఎం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : రాష్ట్రంలో ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలు, ట్రూ అఫ్ చార్జీలు తగ్గించడం చేతకాకపోతే తక్షణం దిగిపోవాలని ఉభయ వామపక్షాల నాయకులు సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య, సిపిఎం జిల్లా నాయకులు సిహెచ్ చంద్రశేఖర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. రాష్ట్ర ఉభయ వామపక్షాల పిలుపు మేరకు శుక్రవారం విద్యుత్తు ఎడిఇ అడ్మినిస్ట్రేషన్ కార్యాలయం వద్ద ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెంచిన విద్యుత్ చార్జీలు ఉపసంహరించుకోవాలని ట్రూ అఫ్ చార్జీలు తక్షణం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గృహ విద్యుత్తు వాడకంపై చార్జీలు పెంచి పేదలపై మోయలేని భారం మోపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యవసాయ విద్యుత్ మోటార్లకు స్మార్ట్ మీటర్లు అమర్చే విధానాన్ని వెంటనే విరమించుకోవాలన్నారు. అనంతరం ఎఇఇ యోగానంద్‌కు వినతిపత్రం అందజేసి ఆందోళన కార్యక్రమాన్ని విరమించారు. కొర్లకుంట విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద సిపిఐ మండల కార్యదర్శి సి.నాగమ్మ ఆధ్వర్యంలో, చిట్వేలి మండలంలో విద్యుత్ సబ్‌స్టేషన్ కార్యాలయం వద్ద సిపిఐ మండల కార్యదర్శి తిప్పన ప్రసాద్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం విద్యుత్ శాఖ అధికారులకు వినతి పత్రం అందజేసి కార్యక్రమాన్ని విరమించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛ భారత్ కార్మిక సంఘం నాయకులు దాసరి జయచంద్ర, మహిళ సమాఖ్య ఏరియా కార్యదర్శి కృష్ణవేణి, మండల కార్యదర్శి నరసమ్మ, సహాయ కార్యదర్శి చిన్నమ్మి, సిపిఐ సభ్యులు వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ఛార్జీల దోపిడీ,స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ఉపసంహరించుకోవాలి

సిపిఐ, సిపిఎం ఆధ్వర్యంలో సబ్ స్టేషన్ వద్ద ధర్నా

విశాలాంధ్ర -రాజంపేట: ప్రజలపై పెనుబారం మోపుతున్న విద్యుత్ చార్జీలు వెంటనే ఉపసంహరించుకోవాలని రాష్ట్రవ్యాప్తంగా వామపక్ష పార్టీల ఉద్యమంలో భాగంగా రాజంపేట సబ్ స్టేషన్ వద్ద సిపిఐ సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి మహేష్ సిపిఎం నియోజవర్గ కార్యదర్శి రవికుమార్ సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఎం శివరామకృష్ణదేవరా మాట్లాడుతూ విద్యుత్ చార్జీలభారం-స్మార్ట్ మీటర్లకు పేరుతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వినియోగదారులను నిలువుదోపిడీ చేస్తున్నాయన్నారు. 2014 నుండి 2019 వరకు వాడిన విద్యుత్‌పై రు.3,013 కోట్ల రూపాయలు ప్రజలనుండి 36 నెలలో వసూలు చేయబోతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి నరసింహ, ఏఐవైఎఫ్ నాయకులు శరత్, ఏఐఎస్ఎఫ్ నాయకులు మహమ్మద్, నాయకులు గౌరీ శంకర్, సుభాన్, అఖిల్, విజయ్, సంతోష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ఛార్జీల భారం ప్రజలపై మోపద్దు:సిపిఐ, సిపిఎం

విశాలాంధ్ర- మదనపల్లి రూరల్: రాష్ట్రంలో విద్యుత్ చార్జీలను పెంచి ప్రజలపై పెనుబారం మోపో విదానం రాష్ట్ర ప్రభుత్వం విరమించుకోవాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు కృష్ణప్ప,సీపీఎం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు కోరారు. వామపక్ష పార్టీల పిలుపు మేరకు శుక్రవారం మదనపల్లి తిరుపతి రోడ్డు విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద సీపీఐ-సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. వారు మాట్లాడుతూ విద్యుత్ చార్జీలభారం-స్మార్ట్ మీటర్లకు పేరుతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వినియోగదారులను నిలువుదోపిడీ చేస్తున్నాయని గతంలో ఎన్నడూ లేనివిధంగా వాడుకున్న విద్యుత్ కంటే రాష్ట్ర ప్రభుత్వం ఎడాపెడా పలురకాల అదనపు పన్నులు బనాయించడం వలన "కరెంటు నెల బిల్లు"చూస్తేనే ప్రజలకు షాక్ కొడుతుందని వారు విమర్శించారు. ఇంధన సర్దుబాటు చార్జీలు 2021-2022 ఆర్థిక సంవత్సరానికి వాడిన కరెంటుకు ఇప్పుడు వసూలు చేస్తున్నారు. అవే మనకు ఇంధన సర్దుబాటు చార్జీల పేరుతో బిల్లులో ఉన్నాయి. విద్యుత్ వినియోగదారులు, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ఈవినాశకర విద్యుత్ విధానాలను, దోపిడీకి వ్యతిరేకంగా ఐక్య ఉద్యమాలు చేపట్టి విద్యుత్ ఛార్జీలు తగ్గించేవరకూ జరిగే పోరాటంలో పాల్గోనాలని వారు ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ -సీపీఎం నాయకులు సురేష్ కుమార్, తిరుమల,దేవ, ఓబులేసు, ప్రభాకర్ రెడ్డి, హరినాథ్ శర్మ, వెంకటేష్, రఘునాథ్,రమణ సహదేవ తదితరులు పాల్గొన్నారు.

షికారిపాలెం గిరిజనులకు పట్టాలు ఇవ్వండి - మంత్రి ఆదేశం

విశాలాంధ్ర -సుండుపల్లె : అన్నమయ్య జిల్లా సుండుపల్లె వీరబల్లి మండలంలోని షికారి పాలెం తండాకు సంబంధించిన గిరిజనులకు అటవీ హక్కుల చట్టం ప్రకారం భూములు ఇచ్చి గిరిజనులను ఆదుకోవాలని రాజంపేట నియోజకవర్గ వైసీపీ నేత గాలివీటి విజయసాగర్ రెడ్డి (మదన్ రెడ్డి) చేసిన విజ్ఞప్తి మేరకు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి డిఎఫ్‌వో వివేక్‌కి చరవాణి ద్వారా గిరిజనులు సాగు చేసుకుంటున్న భూములకు వాళ్లకు ఉన్నటువంటి ఆధారాలతో తప్పకుండా అటవీ హక్కుల చట్ట ప్రకారం వారికి భూమిని కేటాయించాలని సిఫార్సు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పేదలు బడుగు బలహీన వర్గాలకు బాసటగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి జాతీయ నాయకులు మూడే శంకర్ నాయక్ గిరిజన ప్రజలు పాల్గొన్నారు.

రోడ్లపైనే మురుగునీరు-పట్టించుకోని అధికారులు

విశాలాంధ్ర-రామసముద్రం: రోడ్లపైనే మురుగునీరు ప్రవహిస్తున్న అధికారులు పట్టించుకోలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు మండలంలోని వూలపాడు ఎస్సీ కాలనీలో మురుగునీరు రోడ్ల ప్రవహిస్తోందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మురుగునీరు శుభ్రం చేయకపోవడంతో విష జ్వరాల బారిన పడి ఆసుపత్రులకు వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడుతోందని వాపోతున్నారు .పలుమార్లు గ్రామంలోని సచివాలయ ములో పంచాయతీ కార్యదర్శి సమస్య విన్నవించిన పట్టించుకోలేదని చెప్పారు. ఇప్పటికైనా సంబంధిత మండల అధికారులు స్పందించి పారిశుద్ధ్యం పై దృష్టి సారించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

శరవేగంగా డివైడర్ సుందరీకరణ పనులు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : మేజర్ గ్రామపంచాయతీ కోడూరు టౌన్‌లో డివైడర్ సుందరీకరణ పనులు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు ఆధ్వర్యంలో శరవేగంగా జరుగుతున్నాయి. సుందరీకరణ పనులు కోసం ఎంపి, ఎమ్మెల్యే చేసిన కృషితో ఏపిఎండిసి నుండి దశల వారీగా నిధులు మంజూరు అవుతున్నాయి. దీంతో పనులు కూడా అంతే వేగంతో జరుగుతున్నాయి. వైసిపి నాయకులు తొండం రాజేంద్ర కాంక్రీట్ పనులు దగ్గర నిలబడి పనులు నాణ్యతగా చేయిస్తూ వస్తున్నారు. ప్రభుత్వ నిబంధన మేరకు కాంక్రీట్ పనులు కొనసాగుతున్నాయి. డివైడర్ మధ్యలో కాలుష్య రహిత మొక్కలు నాటి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుటకు సుందరీకరణ పనులకు శ్రీకారం చుట్టారు. సుందరీకరణ పనులకు స్థానికులు కూడా సహకరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. డివైడర్ మధ్యలో ఖరీదైన మెర్క్యురి లైట్లు ఏర్పాటు చేయడానికి ప్లాన్ చేస్తున్నారు. పనులు పూర్తయితే డివైడర్ రూపురేఖలే మారిపోనున్నాయి. రైల్వేకోడూరుకు పెద్ద పెద్ద పట్టణాలలో ఉన్న కళ రాబోతుంది. అందుకు తగ్గట్టుగా వైసిపి నాయకులు సన్నహాలు చేస్తున్నారు.

బ్రిటిష్ ప్లాన్‌తో రెడ్డివారిపల్లి బ్రిడ్జి పనులు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు స్వగ్రామమైన రెడ్డివారిపల్లికి వెళ్లే ప్రధాన రహదారిలోని గుంజన ఏటిపై 12 కోట్ల రూపాయలతో బ్రిడ్జి పనులు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో క్వాలిటీ కంట్రోల్ ఇంజనీర్లు ఆర్అండ్‌బి ఇంజనీర్లు సమన్వయంతో పనులు శరవేగంగా జరుగుతున్నాయి. బ్రిడ్జి చెక్కుచెదరకుండా భవిష్యత్తు దృష్ట్యా బ్రిటీష్ పాలకుల కట్టడాలను ఆదర్శంగా తీసుకొని బ్రిడ్జి పనులు క్లాస్-1 కాంట్రాక్టర్ పాముల పాటి ప్రసాద్ నాయుడు ఆధ్వర్యంలో పనులు జరుగుతు న్నాయి.బ్రిడ్జి పనులపట్ల సంబంధిత ఇంజనీర్లు సంతృప్తి వ్యక్తం చేశారు. మండల పరిషత్ ఉపాధ్యక్షులు వైసిపి ప్రముఖ నాయకులు రామిరెడ్డి ధ్వజారెడ్డి అప్పుడప్పుడు వెళ్లి బ్రిడ్జి పనులను పర్యవేక్షిస్తూ వస్తున్నారు. రాకపోకలకు ఇబ్బంది లేకుండా వర్షాలు రాకమునుపే బ్రిడ్జి పనులు పూర్తి చేయ డానికి యుద్ధ ప్రాతిపదికన బ్రిడ్జి పనులు జరుగుతున్నాయి. బ్రిడ్జి పనులు పట్ల స్థానికులు కూడా హర్షం వ్యక్తం చేస్తున్నారు.

విద్యుత్ ఛార్జీల భారం ప్రజలపై మోపద్దు

- సిపిఐ సిపిఎం ఆధ్వర్యంలో సబ్ స్టేషన్ వద్ద ధర్నా

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:రాష్ట్రంలో విద్యుత్ చార్జీలను పెంచి ప్రజలపై పెనుబారం మోపో విదానం రాష్ట్ర ప్రభుత్వం విరమించుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి పి ఎల్ నరసింహులు, సీపీఎం జిల్లా కమిటీ నాయకులు రామాంజులు , సీపీఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ళ శ్రీనివాసులు కోరారు. వామపక్ష పార్టీల పిలుపు మేరకు శుక్రవారం రాయచోటి పీలేరు రోడ్డు విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద సీపీఐ-సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ చార్జీలభారం-స్మార్ట్ మీటర్లకు పేరుతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వినియోగదారులను నిలువుదోపిడీ చేస్తున్నాయని .గతంలో ఎన్నడూ లేనివిధంగా వాడుకున్న విద్యుత్ కంటే రాష్ట్ర ప్రభుత్వం ఎడాపెడా పలురకాల అదనపు పన్నులు బనాయించడం వలన "కరెంటు నెల బిల్లు"చూస్తేనే ప్రజలకు షాక్ కొడుతుందని వారు విమర్శించారు. 2014 నుండి 2019 వరకు వాడిన విద్యుత్ పై రు.3,013 కోట్ల రూపాయలు ప్రజలనుండి 36 నెలలో వసూలు చేయబోతున్నారు. రాష్ట్రంలో విద్యుత్ సంస్కరణలు అమలు జరపాలని, విద్యుత్ పంపిణీ వ్యవస్థను కూడా ప్రైవేటీకరించాలని కేంద్రప్రభుత్వం, రాష్ట్రంపై వత్తిడి తెస్తున్నది.ఇది రాష్ట్రం హక్కులను హరించటం అవుతుంది. విద్యుత్‌ను బడా ప్రైవేటు కంపెనీలకు అప్పగించటంకోసం కేంద్ర ప్రభుత్వం పావులు కదుపుతున్నది.రాష్ట్ర ప్రభుత్వం గుడ్డిగా వాటిని అనుసరిస్తున్నది. కావున విద్యుత్ వినియోగదారులు, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ఈ విద్యుత్ విధానాలను,దోపిడీకి వ్యతిరేకంగా ఐక్య ఉద్యమాలు చేపట్టి విద్యుత్ ఛార్జీలు తగ్గించేవరకూ జరిగే పోరాటంలో వినియోగదారులు పాల్గోనాలని వారు ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ళ శ్రీనివాసులు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమళ్ళ రంగారెడ్డి,మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి సుమిత్రమ్మ ,దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి సుదీర్ కుమార్, ఏఐటీయూసీ రాయచోటి పట్టణ కార్యదర్శి పుల్లయ్య, ఏఐఎస్ఎఫ్ నాయకులు లోకేష్,ప్రశాంత్, సునీత పాల్గొన్నారు

జగనన్న సురక్ష క్యాంపులను పకడ్బందీగా నిర్వహించాలి:కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:జులై 1వ తేదీ నుంచి జరిగే జగనన్న సురక్ష క్యాంపులను పక్కాగా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ గిరిష పిఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని మినీ వీడియో కాన్ఫరెన్స్‌హాల్‌లో జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్, మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దార్లు ఎంపీడీవోలతో జగనన్న సురక్ష క్యాంపుల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జులై 1వ తేదీ నుంచి 24వ తేదీ వరకు జిల్లాలో జరిగే జగనన్న సురక్ష క్యాంపులు నిర్వహించడం జరుగుతుందన్నారు. జగనన్న సురక్ష క్యాంపులు నిర్వహించే సచివాలయాలలో నెట్ కనెక్టివిటీ తో పాటు కరెంటు, తాగునీరు, బెంచీలు తదితర అన్ని వసతులు ఉండటట్లు చూడాలన్నారు. డివిజన్ స్థాయిలో ఆర్డీఓలు కార్యక్రమాన్ని పర్యవేక్షణ చేయాలని, జిల్లాస్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ జిల్లా మొత్తం కార్యక్రమాన్ని పర్యవేక్షణ చేయడం జరుగుతుందన్నారు. వాలంటీర్లు తమ క్లస్టర్లలో ప్రతి ఒక్కరికి శిబిరం జరిగే తేది, సమయం మరియు ప్రదేశం ముందుగా తెలియజేయాలని కలెక్టర్ వివరించారు. మండల స్పెషల్ ఆఫీసర్లు, తహసిల్దార్ టీం, ఎంపీడీవో టీం ప్రతి సచివాలయాన్ని విజిట్ చేయాల్సి ఉంటుందన్నారు జనన, మరణ, కుల, ఆదాయ, కుటుంబ, వివాహ ధ్రువీకరణ పత్రాలు, లావాదేవీ మ్యుటేషన్లు, ఫోన్ నంబర్‌కు ఆధార్ అనుసంధానం, పంట సాగు కార్డులు, కొత్త రేషన్ కార్డు లేదా రేషన్ కార్డు విభజన, ప్రభుత్వ డేటాకు సంబంధించి కుటుంబ వివరాల్లో మార్పులు చేర్పులు వంటి 11 రకాల సర్టిఫికెట్లను ఉచితంగా జారీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, డిఆర్ఓ సత్యనారాయణ, మదనపల్లె, రాజంపేట, ఆర్డీవోలు మురళి, భాస్కర్, గ్రామ వార్డు సచివాలయాల జిల్లా కోఆర్డినేటర్ మనోహర్రాజు, జడ్పీ కోఆర్డినేటర్ రమణారెడ్డి, డిఆర్డిఏపిడి సత్యనారాయణ, మండల స్పెషల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

సింహ వాహనంపై సౌమ్యనాథస్వామి



విశాలాంధ్ర- నందలూరు :: నందలూరు శ్రీ సౌమనాథ స్వామి ఆలయం నందు టిటిడి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా మూడవ రోజైన శుక్రవారం హంస వాహనంపై స్వామి వారు దర్శనమిచ్చారు. గోవిందమాల నామ స్మరణతో కోలాహలంతో ఆలయ మాఢవీధులలో స్వామి వారు ఊరేగారు.

జగనన్న సురక్ష పథకం ప్రారంభం

విశాలాంధ్ర -గుర్రంకొండ: ముఖ్య మంత్రి రెడ్డి ప్రతిష్టాత్మ కంగా ప్రారంభించిన జగనన్న సురక్ష పథకాన్ని గురువారం సంఘ సముద్రం గ్రామంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా సచివాల కన్వీనర్ నాగేంద్ర మాట్లాడుతూ ప్రతి గడపన సచివాల అధికారులు జగనన్న సురక్ష పథకం విధివిధానాలు తెలియపరస్తారని సమస్యలు అక్కడికక్కడే పరిష్కరిస్తారని పుట్టిన సర్టిఫికెట్ మరణ సర్టిఫికెట్ మ్యారేజ్ సర్టిఫికెట్ రెవెన్యూ సమస్యలు అధికారుల దృష్టికి తీసుకెళితే జులై ఆరో తేదీ లోపల పరిష్కరిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చంద్రకళ విఆర్ఓ పుల్లయ్య డిజిటల్ అసిస్టెంట్ చలపతి వాలంటరీ అనిత పాల్గొన్నారు.

వైయస్సార్సీపీలో రేగళ్ళు వాసులు చేరిక

విశాలాంధ్ర-పీలేరు: మండలంలోని మేళ్లచెరువు గ్రామంలో శుక్రవారం జరుగుతున్న గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం సందర్భంగా ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి సమక్షంలో రేగల్లు గ్రామానికి చెందిన పలువురు నాయకులు వైఎస్సార్సీపీలో చేరారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు తమని ఆకర్షించాయని అన్నారు. వైఎస్ఆర్సిపిలో చేరిన వారు ఈ.బాలసుబ్రమణ్యం రావు, నారాయణ రావు, ఈ.సురేంద్ర రావు, ఎల్వి రమణ, లక్ష్మీపతి, మునేంద్ర, చెంగల్ రావు, ఎం.నాగరాజు, యూనిసాహెబ్, చాంద్ బాషా,అహ్మద్‌బాషా,వై.మురళి, జనార్ధన, జి.సురేంద్ర, హైదర్ వలీ, ఎం.నాగరాజు తదితరులు ఉన్నారు. పై కార్యక్రమంలో రేగల్లు మాజీ సర్పంచ్‌లు సురేంద్ర రెడ్డి, వెంకటరమణ, వైసిపి నాయకులు సర్దార్ భాష, ఎల్.బాల సుబ్రమణ్యం, పార్టీ రేగల్లు గ్రామ అధ్యక్షులు పి.రామ చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మురికి కాలువ పూడికతీత

విశాలాంధ్ర-సుండుపల్లె : అన్నమయ్య జిల్లా సుండుపల్లి మండల కేంద్రంలోని కార్తికేయ నగర్ రహదారిలో మురికి కాలువ పూడికతీత పనులు చేపట్టినట్లు కార్యదర్శి సురేష్ బాబు తెలిపారు. మండల కేంద్రంలోని ప్రధాన రహదారిలో మురికి కాలువలో మట్టి చెత్తాచెదారంతో నిండిపోవడంతో మురికి నీరు బహుద నదిలోకి వెళ్లకుండా రోడ్లపై ప్రవహించడంతో శుక్రవారం మధ్యాహ్నం పారిశుద్ధ కార్మికులచే మురికి కాలువలోని మట్టిని చెత్తాచెదారాన్ని తొలగించినట్లు ఆయన తెలియజేశారు.

జగనన్న సురక్ష గ్రామ సభలు

విశాలాంధ్ర -సుండుపల్లె : అన్నమయ్య జిల్లా సుండుపల్లి మండల పరిధిలోని ఈడిగపల్లి రెండు సచివాలయంలో భాగం పల్లి సచివాలయాల్లో జగన్ అన్న సురక్ష ప్రోగ్రాం గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో రామచంద్ర తెలిపారు. గత వారం రోజులుగా వాలంటీర్లు ప్రజలకు అవసరమైన వివిధ రకాల సర్టిఫికెట్లను అప్లోడ్ చేసిన వాటిని వెరిఫై చేసి నేడు ఆ గ్రామ ప్రజలకు అందజేస్తారని తెలిపారు.

వైఎస్సార్ సీపీ జేసీఎస్ మండల ఇన్చార్జిగా లక్ష్మీనారాయణ

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లె : వైఎస్ఆర్సిపి జేసీఎస్ లక్కిరెడ్డిపల్లి మండల ఇన్చార్జిగా వి లక్ష్మీనారాయణ,ను నియమించినట్లు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయం నుండి ఆదేశాలు జారీచేశారు అని ఆయన ప్రకటనలో తెలిపారు. జేసీఎస్ మండల ఇన్చార్జిగా నా నియామకానికి కృషి చేసిన గౌరవ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గడికోట శ్రీకాంత్ రెడ్డికి అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి,కి ఆయన కృతజ్ఞతలు తెలపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్కిరెడ్డిపల్లి మండలం బి ఎర్రగుడి గ్రామం చెంచెర్లపల్లెకు చెందిన లక్ష్మీనారాయణ, బి.యర్రగుడి ఎంపీటీసీగా కొనసాగుతూ అతనిపై నమ్మకంతో పార్టీకి మరింత సేవలందించాలని ఉద్దేశంతో అతనిని జేసీఎస్ మండల ఇన్చార్జిగా నియమించారు అని దానికి తగ్గట్టుగా వారి నమ్మకాన్ని ఉమ్మొచేయకుండా పార్టీ బలోపేతానికి తమ వంతు కృషి చేస్తానని అన్నారు. మండలంలోని అన్ని గ్రామాలలో ఉన్న సచివాలయ కన్వీనర్లు, గృహ సారధులు, ను వాలంటీర్లు, ను సమన్వయం చేసుకుంటూ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి,యంపిపి మద్దెరేవుల సుదర్శన్ రెడ్డి, ఆదేశం మేరకు ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలు ను ప్రజల్లో కి తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి తమ వంతు కృషి చేస్తానని అన్నారు.

పూలి శివశంకర్ భౌతికకాయానికి నివాళులు అర్పించిన సుగవాసి

విశాలాంధ్ర - రాయచోటి : రాయచోటి పట్టణం కె రామాపురం సందీప్ స్కూల్ దగ్గర పూలి శివశంకర్ అనారోగ్యంతో మరణించిన విషయం తెలిసి మాజీ టీటీడీ పాలకమండలి సభ్యులు రాయచోటి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు వెళ్లి భౌతికకాయానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

దళితుల సమస్యలను పరిష్కరించండి

విశాలాంధ్ర-పీలేరు: దళితుల సమస్య లను పరిష్కరించచాలని మాల మహానాడు ఐక్యవేదిక సంఘం స్థానిక తహసీల్దార్ కు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా మాల మహానాడు ఐక్యవేదిక రాష్ట్ర కార్యదర్శి గుణ్ణం నారాయణ మాట్లాడుతూ ముదుపుల వేముల హరిజనవాడ నందు తీవ్ర నీటి కొరత ఉందని. వారికి కరెంట్ సర్వీసును మంజూరు చేసి దాహార్తిని తీర్చవలనని మరియు ఎర్రగుంటపల్లి గ్రామపం చాయతీ నందు దళితు లకు అనేక రకాల భూ సమస్యలు ఉన్నాయని వాటన్నిటినీ కూడా తక్షణమే పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఐక్యవేదిక ద్వారా నిరసన కార్యక్ర మాలు చేపడతామన్నారు.ఈ కార్యక్రమాన్ని మాల మహానాడు ఐక్యవేదిక రాయలసీమ రీజినల్ కన్వీనర్ చీకటి పల్లిరామానుజులు. ఆధ్వర్యంలో మండలంలోని వివిధ రకాల దళిత ప్రజా సంఘాల. నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు ఐక్య వేదిక నాయకులు పులిచెర్ల మహేష్. ఐక్యవేదిక గౌరవా ధ్యక్షులు. గోదరేవు పల్లి చంద్రయ్య, మండల అధ్యక్షులు బెల్లం పురు షోత్తం, రమేష్ ఐక్యవేదిక లీగల్ అడ్వైజర్. విశ్వ కాంత్. ఐక్యవేదిక అన్నమ య్య జిల్లా ఉపాధ్య క్షులు నక్క వెంకటరమణ,జిల్లా సహాయ కార్య దర్శి. బెల్లం రమేష్, మండల కార్య దర్శి. జున్ల నారాయణ. అదేవిధంగా ఎమ్మార్పీఎస్ నాయ కులు. సుధాకర్ బాబు. మరియు ఎమ్మార్పీ ఎస్ నాయకులు. మాల మహానాడు. నాయకులు సుభాష్ ధరణి మల్లికార్జున. రవి. ఆనంద. మరియు వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

పవన్ కళ్యాణ్‌ను విమర్శిస్తే సహించం:జనసేన

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : జనసేన పార్టీ వ్యవస్థాపకులు రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ను వ్యక్తిగతంగా విమర్శిస్తే సహించం వైసిపికి తగిన గుణపాఠం చెబుతామని జనసేనపార్టీ యువ నాయకులు పగడాల వెంకటేష్ హెచ్చరించారు. శుక్రవారం సాయంత్రం పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ మేము వ్యక్తిగత జీవితాలలోకి వెళితే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. పవన్ కళ్యాణ్‌కు ప్రజల నుండి వస్తున్న ఆదరణ చూసి రాజకీయంగా ఎదుర్కోలేక ముఖ్యమంత్రి అసత్య ఆరోపణలు చేయడం తగదన్నారు. పవన్ కళ్యాణ్ వైసిపి పాలన నుంచి రాష్ట్రాన్ని విముక్తి చేస్తారన్నారు.కౌలు రైతులకు అండగా నిలబడేందుకు పవన్ కళ్యాణ్ 5 కోట్ల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారన్నారు.కార్యకర్తలే జనసేన పార్టీకి బలం అన్నారు. జూన్ 14 నుండి వారాహి యాత్ర ప్రజాక్షేత్రంలోకి వెళ్లడంతో వైసిపిలో వణుకు పుట్టిందన్నారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ నాయకులు పగడాల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత మెగా వైద్య శిబిరం

విశాలాంధ్ర-గాలివీడు: ఆదివారం మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఉచిత వైద్య శిభిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు అమీన్, ఎస్. ఎమ్‌డి జైద్ తెలిపారు.లైఫ్ లైన్ హాస్పిటల్ కడప, అమీన్ మెడికల్ స్టోర్స్ మరియు సఫా ల్యాబ్ వారి ఆధ్వర్యంలో ఈ ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రముఖ వైద్యులు డా.షేక్ రబ్బాని,డా.పెంచలయ్య, డా.ఇమామ్ సాధిక్, డా.షేక్ సోఫియా పర్యవేక్షణలో షుగర్, బీపీ, గుండె, చెవి, ముక్కు, గొంతు, కళ్ళకు సంభందించిన సమస్యలకు పరీక్షలు నిర్వహించి మందులను అందజేయడం జరుగుతుందన్నారు.గ్రామీణ ప్రాంత ప్రజలు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

దారికి కంచె వేశారంటూ నిరసన

విశాలాంధ్ర-రామసముద్రం: దారికి కంచ వేశారంటూ శుక్రవారం మండలంలోని పెద్దకరప్పల్లి పంచాయతీ మొరంపల్లి గ్రామస్తులు నిరసన వ్యక్తం చేశారు వీరికి మద్దతుగా సర్పంచ్ రెడ్డప్ప నాయుడు నిరసనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ తమ గ్రామానికి గ్రామం ఏర్పడినప్పటి నుండి దారి ఉండేదని నేడు అది అడ్డగించి దారి లేకుండా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు తహసిల్దార్ దైవరాజన్ కు సమస్య పరిష్కరించాలని విజ్ఞప్తి చేసినట్లు చెప్పారు.

మరణించిన ఉపాధి కూలీకి ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి:సిపిఐ

విశాలాంధ్ర- రామాపురం : సుద్దమల్ల గ్రామ పరిధిలోని తూపల్లెకు చెందిన పార్వతమ్మ ఉపాధి పని చేస్తూ గురువారం మరణించడం జరిగింది. ఆ కుటుంబాన్ని సిపిఐ రాయ చోటి నియోజకవర్గం కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు రైతు సంఘం జిల్లా కార్యదర్శి వంగిమల రంగారెడ్డిలు శుక్రవారం పరామర్శించి సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి హామీ కూలీలకు పని సమయంలో కనీస త్రాగునీరు మజ్జిగ సేద తీరడానికి టెంట్లు మెడికల్ కిట్స్ లాంటి అందుబాటులో లేకపోవడం బాధాకరమన్నారు. మృతి చెందిన పార్వతమ్మ కుటుంబానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా 25 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని వారి కుటుంబంలో ఒకరికి ఉపాధి హామీ పథకంలో ఉద్యోగ అవకాశం కల్పించి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

అనునిత్యం ప్రజా శ్రేయస్సు కోసం
వైద్యవృత్తినే దైవంగా భావించి అహర్నిశలు
వైద్యసేవలు అందిస్తున్న నాతోటి వైద్యులకు
డాక్టర్స్ డే శుభాకంక్షలు

డా॥ వి.కామేశ్వరమ్మ
M.B.B.S.,D.G.O
స్త్రీల కాన్పుల, గర్భకోశ వ్యాధుల నిపుణులు
భవన మెటర్నిటీ క్లీనిక్
పాతబస్టాండ్, మసీదు పక్కన,రాజంపేట
అన్నమయ్యజిల్లా

అనునిత్యం ప్రజా శ్రేయస్సు కోసం
వైద్యవృత్తినే దైవంగా భావించి అహర్నిశలు
వైద్యసేవలు అందిస్తున్న నాతోటి వైద్యులకు
డాక్టర్స్ డే శుభాకంక్షలు

డా॥ ఎస్.బాలరాజు
M.B.B.S.,D.T.C.D
ఊపిరితిత్తులు, శ్వాసకోస, గుండెవ్యాధుల నిపుణులు
జానకిరామ చెస్ట్ హాస్పిటల్
ఆర్టీసి బస్టాండ్ ఎదురుగా, రాజంపేట
అన్నమయ్యజిల్లా

డాక్టర్స్ డే శుభాకాంక్షలు



వైద్యవృత్తిని దైవంగా భావించి
సమాజ శ్రేయస్సు కోసం
అహర్నిషలు కృషి చేస్తున్న వైద్యులందరికీ
డాక్టర్స్ డే శుభాకంక్షలు
డా॥ డి. వీరయ్య, M.B.B.S.,DCH
చిన్నపిల్లల వైద్యనిపుణులు, ఆర్ఎస్‌రోడ్డు, రాజంపేట
ఎస్.ఎల్.వి. చిల్డ్రన్స్ హాస్పిటల్
ఆర్.ఎస్,.రోడ్డు, రాజంపేట, అన్నమయ్యజిల్లా

వైద్యవృత్తిని దైవంగా భావించి సమాజ శ్రేయస్సు కోసం
అహర్నిషలు కృషి చేస్తున్న వైద్యులందరికి
డాక్టర్స్ డే శుభాకంక్షలు

డా॥ జగన్‌మోహన్
M.B.B.S.,M.S. (Ortho)
ఎముకలు, కీళ్ళు, నరముల వైద్య నిపుణులు

డా॥ వి. అనురాధ
M.B.B.S.,M.D. DGO
స్త్రీల కాన్పుల గర్భకోశ వ్యాధుల శస్త్రచికిత్స నిపుణులు
శ్రీసాయి నర్సింగ్‌హోం,
ఆర్.ఎస్.రోడ్డు, రాజంపేట

డా॥ జి.శ్రీహరి
M.B.B.S.,M.S.,
శ్రీనివాస సర్జికల్ క్లీనిక్
మారుతి ప్రసన్న లాడ్జి ఎదురుగా, మెయిన్‌రోడ్డు. రాజంపేట

ప్రొ॥ కె. సుబ్బరామరాజు
శ్రీ సాయిగణేష్ మెడికల్
ఆర్.ఎస్.రోడ్డు, రాజంపేట,